




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States








సంపుటి : 24 | సంచిక : 5 | ది. 27-2-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# తెలంగాణ అభివృద్ధికి సహకరించండి

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-II కు అనుమతి ఇవ్వండి

- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి...
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ కు నిధులు ఇవ్వండి...
- రీజినల్ రింగ్ రైల్... డ్రైపోర్ట్‌లు మంజూరు చేయండి
- సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించండి...
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



**ఢిల్లీ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-IIకు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-II కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతించాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత (కనెక్టివిటీ) సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.

# నాగబాబు ఫిక్స్.. వర్మకు డౌట్..

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులు వీళ్లే! !



**విజయవాడ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** ఏపీలో ఎన్నికల నగారా మోగిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ను ఈసీ విడుదల చేసింది. మార్చి 29లోగా ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. దీంతో ఖాళీ కానున్న ఈ ఐదు స్థానాలకు ఎన్నికలను నిర్వహించనుంది ఈసీ. మార్చి 3న నోటిఫికేషన్ రిలీజ్ చేసి 20వ తేదీన పోలింగ్ నిర్వహించి అదే రోజు సాయంత్రం ఫలితాలు వెల్లడించనుంది. ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న సంఖ్య పరంగా చూస్తే ఈ ఐదు స్థానాలు కూటమి ప్రభుత్వానికే దక్కనున్నాయి. అయితే ఈ స్థానాలు కూటమి సర్కార్ లో ఎవరెవరికి దక్కుతాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మొత్తం ఐదు స్థానాల్లో జనసేన, బీజేపీలకు చెరోకటి వెళ్తాయి. మిగిలిన మూడు స్థానాలు టీడీపీ నేతలకు దక్కనున్నాయి. జనసేన నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు ఖరారు కానుంది. లోక్ సభ ఎన్నికల్లో ఎంపీ సీటు త్యాగం చేసిన నాగబాబును రాజ్యసభకు పంపాలని కూటమి సర్కార్ ప్లాన్ చేసింది. కానీ ఆయన రాష్ట్ర క్యాబినెట్లో చేరేందుకు సుముఖత వ్యక్తపరిచడంతో నాగబాబుకు ఎమ్మెల్సీ ఇచ్చి కేబినెట్ లోకి తీసుకోవాలని కూటమి సర్కార్ భావిస్తోంది. ఇక బీజేపీ నుంచి పివిఎన్ మాధవ్ కు ఛాన్స్ దక్కే అవకాశం ఉంది. ఈయన 2017లో ఏపీ శాసనమండలి ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2023లో శాసనమండలికి జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓడిపోయారు. ఈయన తండ్రి చలపతిరావు గతంలో బీజేపీ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఇక టీడీపీ నుంచి ఆశావాహుల లిస్టు బాగానే ఉంది. గుంటూరు జిల్లాకు చెందిన బీసీ నేత మోపిదేవి వెంకటరమణారావు, వంగవీటి రాధా, బీద రవిచంద్ర, మంతెన సత్యనారాయణరాజు, పిఠాపురం వర్మలు లిస్టులో ఉన్నట్లుగా తెలుస్తోంది.

**మోపిదేవికి చంద్రబాబు హామీ..** ఇందులో ముగ్గురికి మాత్రమే ఛాన్స్ దక్కనుంది. వైసీపీ రాజ్యసభ సభ్యులుగా ఉన్న మోపిదేవి, బీదా మస్తాన్ రావు ఆ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. ఇందులో బీదా మస్తాన్ రావుకు తిరిగి రాజ్యసభ సీటునే కట్టబెట్టారు చంద్రబాబు. మోపిదేవి స్థానంలో సానా సతీశ్కు అవకాశం ఇచ్చారు. అయితే మోపిదేవికి ఎమ్మెల్సీ ఇస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇక లిస్టులో ఉన్న జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకు కూడా ఛాన్స్ దక్కే అవకాశం లేకపోలేదు. ఇటీవల ఆయన కుమారుడి పెళ్లికి కూడా సీఎం చంద్రబాబు స్వయంగా హాజరయ్యారు.

**వర్మకు డౌట్..** వంగవీటి రాధా, మంతెన సత్యనారాయణరాజు, పిఠాపురం వర్మల పేర్లు లిస్టులో ఉండగా.. వీరిలో ఎవరికి ఛాన్స్ దక్కుతుందా లేదా అనేది చూడాలి. 2004లో చివరిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వంగవీటి రాధా మళ్లీ చట్ట సభల్లో అడుగు పెట్టలేదు. ఆయనకు ఎమ్మెల్సీ ఇస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. 2024 కూటమి గెలుపులో రాధా పాత్ర కూడా ఉందనే చెప్పాలి. ఇక తన సీటును త్యాగం చేసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గెలుపులో కీ రోల్ పోషించిన ఎస్వీఎస్ఎన్ వర్మకు కచ్చితంగా ఎమ్మెల్సీ పదవీ ఖాయమనే చర్చ నడుస్తున్నప్పటికీ, జనసేన ఆయనకు మద్దతు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేయడం లేదని తెలుస్తోంది. మంతెన సత్యనారాయణరాజుకు అవకాశం ఇవ్వాలని టీడీపీ ఆలోచనలో ఉన్నట్లుగా ప్రచారం సాగుతోంది. మొత్తానికి ఎవరికీ అవకాశం దక్కనుంది అనేది మరికొన్ని రోజుల్లో తేలనుంది.

# దేవుడి స్క్రిప్ట్ ఇదే..!

- జగన్ నాడు వద్దనుకున్న శాసనమండలి .. నేడు అదే దిక్కయిందా... ?




**అమరావతి,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** గత ఐదు సంవత్సరాల కాలంలో వై. ఎస్. జగన్ హన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఎవరు ఊహించని విధంగా ఉండేవని చెప్పాలి. అలాంటి వాటిలో శాసనమండలి కూడా ఒకటి. అప్పట్లో శాసనమండలిలో టిడిపి మెజారిటీ అధికంగా ఉన్న నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి ఏకంగా శాసనమండలిని రద్దు చేయాలని నిర్ణయాన్ని తీసుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో శాసన మండలిని రద్దు చేస్తూ, అసెంబ్లీలో తీర్మానం పాస్ చేయించారు. ఇక కేంద్ర ప్రభుత్వానికి కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ తీర్మానాన్ని పంపించారు. ఇలా శాసనమండలని రద్దుచేస్తే అక్కడ అధిక మెజారిటీ ఉన్న టిడిపి నుంచి తమకు ఎలాంటి అభ్యంతరాలు ఉండవన్న కారణంతోనే జగన్ ఈ శాసనమండలిని రద్దు చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆ శాసన మండలి లేకపోయి వుంటే, మూడు రాజధానుల పేరుతో, రాష్ట్రాన్ని వైసీపీ మూడు ముక్కలు చేసేదే.! అయితే ఆ తర్వాత వైసీపీకి శాసన మండలిలో మెజార్టీ వచ్చింది. ప్రస్తుతం వైసీపీకి శాసనసభలో కంటే కూడా మండలిలోనే అధిక మెజారిటీ ఉంది. ఈ క్రమంలోనే ప్రభుత్వాన్ని ప్రశ్నించే తీరు శాసనమండలిలో వైసిపి సభ్యులు తీసుకుంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇక శాసనసభకు జగన్మోహన్ రెడ్డి అలాగే ఆయన ఎమ్మెల్యేలు ఎలాగో వెళ్లారు. అయితే ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి జగన్మోహన్ రెడ్డికి నేడు శాసనమండలి మాత్రమే దిక్కుగా మారింది. చట్ట సభల్లో వైసీపీ ఉనికి అంటే, అది శాసన మండలి ద్వారానే వైసీపీకి సాధ్యమవుతోంది. కానీ, ఇది ఎన్నో రోజులు ఇలాగే కొనసాగే పరిస్థితి లేదు. ఎందుకంటే, శాసన మండలి సభ్యులు ఒకరొకరుగా వైసిపికి దూరమవుతూ వస్తున్నారు. ఏది ఏమైనా ఒకప్పుడు శాసనమండలిని రద్దు చేయాలనుకున్న జగన్ నిర్ణయం తప్పని ఈ రోజు అదే శాసనమండలిలోని సభ్యులు జగన్మోహన్ రెడ్డి పార్టీ తరపున నిలబడి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ కాస్తయినా పార్టీ పరువును కాపాడుతున్నారని చెప్పాలి. మరి శాసనమండలి సభ్యుల గడువు పూర్తి అయితే తదుపరి చర్యలు ఏంటి అనేది తెలియాల్సి ఉంది.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ.. సీఎం రేవంత్ రెడ్డికి అగ్నిపరీక్షేనా..?



**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్సీ ఆశావహుల మధ్య పోటీ తీవ్రంగా కనిపిస్తోంది. పదేళ్ల తర్వాత పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వం ఏర్పాటు చేసి దాదాపు 13 నెలలు అవుతుంది. ఈ పరిస్థితుల్లో చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశం దక్కించుకునేందుకు నేతలు ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు. యువ నేతల నుంచి సీనియర్ల వరకు అంతా తమకు అవకాశం ఇవ్వాల్సిందేనని పట్టుబడుతుండటంతో కాంగ్రెస్ రాజకీయం ఆసక్తికరంగా మారుతోంది. కాంగ్రెస్ లో ఎవరికి ఏ పదవి ఇవ్వాలన్నా.. ఢిల్లీ హైకమాండ్ అంగీకారం ఉండాల్సిందే.. ఈ పరిస్థితుల్లో తనను నమ్ముకున్న వారికి పదవులు ఇప్పించుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ గా మారుతోందంటున్నారు. సీఎంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి సుమారు 13 నెలలు అవుతున్నా, కొన్ని కీలక రాజకీయ నియామకాలు చేపట్టలేని పరిస్థితి ఉందంటున్నారు. ప్రధానంగా మంత్రివర్గంలో ఆరు ఖాళీలను భర్తీ చేయడం ఇటు సీఎం రేవంత్ రెడ్డికి అటు కాంగ్రెస్ హైకమాండ్ కు తలకు మించిన భారంగా తయారైందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. మంత్రి పదవుల కోసం పట్టుబడుతున్న డజను మంది నేతలను సర్ది చెప్పలేక ఎప్పటికప్పుడు మంత్రి వర్గ విస్తరణను వాయిదా వేసుకుంటూనే వస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు రావడం, ఎమ్మెల్సీగా అవకాశం దక్కించుకుని మంత్రివర్గ రేసులోకి దూసుకొచ్చేందుకు పలువురు సీనియర్లు ప్రయత్నిస్తుండటంతో రాజకీయం మరింత రంజుగా మారుతోందని అంటున్నారు. ఈ పరిస్థితి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరింత ఇరకాటం కానుందా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటున్న రాజకీయ పరిస్థితులను చక్కదిద్దాలంటే పార్టీలో యువనాయకత్వాన్ని ప్రోత్సహించాలని హైకమాండ్ అభిప్రాయపడుతోంది. అగ్రనేత రాహుల్ ఆలోచన ప్రకారం వచ్చే 20 ఏళ్లు పనిచేయగలిగే నేతలకే అవకాశాలు ఇవ్వాలని అంటున్నారు. దీంతో 60 ఏళ్లు పైబడిన వారికి దాదాపుగా అవకాశాలు లేనట్లే చెబుతున్నారు. అయినప్పటికీ చాలా మంది నేతలు రేసులో ఉన్నామంటూ ముందుకు వస్తుండటంతో టీపీసీసీ ఇరకాటంలో పడుతోంది. ప్రధానంగా సిట్టింగు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, సీనియర్ నేత వీ.హనమంతురావు, అంజన్ కుమార్ యాదవ్, షబ్బీర్ అలీ వంటివారు పదవుల కోసం ఆరాటం చూపడం యువనేతలను ఆందోళనకు గురిచేస్తోంది. సిట్టింగు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఉన్న జీవన్ రెడ్డి ఎమ్మెల్యే కోటా ఆలోచనతోనే పోటీ చేయలేదని చెబుతున్నారు. ఇప్పటికే అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో పోటీకి ఆయనకు అవకాశం ఇచ్చినా గెలవలేకపోయారు. మళ్లీ ఇప్పుడు ఎమ్మెల్సీ అవకాశం కోరుతుండటం, పైగా లాస్ట్ చాన్స్ అని చెప్పడం కాంగ్రెస్ లో చర్చకు దారితీస్తోంది. ఇదేవిధంగా గత ఎన్నికల్లో పోటీచేసి ఓడిన మధుయాష్కీ గౌడ్, సంపత్ కుమార్, ఫిరోజ్ ఖాన్, అజారుద్దీన్, సునీతారావు సైతం ఎమ్మెల్సీ ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ తరపున మైనార్టీ ఎమ్మెల్యే ఒకరు కూడా లేరు. దీంతో ఎమ్మెల్సీగా గతంలోనే మైనార్టీ నాయకుడిని ఎమ్మెల్సీగా నియమించింది. ఇప్పుడు మళ్లీ మైనార్టీ కోటాలో ముగ్గురు పోటీపడుతుండటం ఆసక్తి రేపుతోంది. మరోవైపు యువత కోటాలో ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన అద్దంకి దయాకర్, పటేల్ రమేశ్ రెడ్డి ఎమ్మెల్సీ ఆశిస్తున్నారు. ఈ ఇద్దరూ ఉమ్మడి నల్గొండ జిల్లా వారే.. పటేల్ రమేశ్ రెడ్డి ఎమ్మెల్యే పోటీ చేద్దామని ప్రయత్నించారు. ఆయన సీటుకు సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి గండికొట్టారు. ఆ తర్వాత పార్లమెంటు ఎన్నికల్లో టికెట్ ఇస్తామని పార్టీ ఆఫర్ ఇచ్చింది. కానీ, ఈ సారి సీనియర్ నేత జానారెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి తన్నుకుపోయాడు. ఇలా ప్రతిసారి రమేశ్ రెడ్డికి అన్యాయం జరుగుతున్నందున ఆయనకు అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనగా చెబుతున్నారు. కానీ, రెడ్డి సామాజికవర్గం నుంచి మరికొందరు రేసులో ఉండటంతో తన అనుచరుడికి ఎలా న్యాయం చేస్తారనేది ఉత్కంఠ రేపుతోంది. అదేవిధంగా యువనేత సామ రామ్మోహన్ రెడ్డి, ఉస్మానియా విద్యార్థి నేత చరణ్ కౌశిక్ వంటివారు ఎమ్మెల్సీ రేసులో ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రౌడ్ పుల్లర్స్ గా భావించే నేతలకే అవకాశం ఇస్తూ వస్తోంది. తీన్మార్ మల్లన్న, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ వంటివారికి పదవులు ఇవ్వడం వెనుక వారి వయసు, జనసమీకరించే సత్తా వంటివి పరిగణించారని అంటారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండగా, అనిల్ కుమార్ యాదవ్ జనసమీకరణకు చాలా శ్రమపడ్డారు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయనకు తొలి అవకాశం ఇచ్చారంటున్నారు. ఈ పరిస్థితుల్లో యువనేతలు ఇంద్రసేనారెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డితోపాటు చాలా మంది ఎమ్మెల్సీ పదవులను ఆశిస్తున్నారని చెబుతున్నారు. దాదాపు 20 మంది నేతలు ఎమ్మెల్సీ పదవులకు పోటీ పడుతుండటంతో కాంగ్రెస్ నిర్ణయం ఎలా ఉంటుందనేది ఉత్కంఠ రేపుతోంది.

# మళ్ళీ టిడిపి పార్టీలోకి జివి రెడ్డి !?

- దిద్దుబాటు చర్యలు మొదలయ్యాయా..?



**విజయవాడ, ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** కార్యకర్తల్లో వ్యతిరేకతను అధిష్టానం పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది! కొందరు నేతలు లోకేష్ తో, కొందరు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం! మళ్ళీ పార్టీలోకి ఆహ్వానించాలని నిర్ణయం! జివి రెడ్డి కొన్ని నిర్ణయాలు వ్యక్తిగతంగా తీసుకోవడం వల్లే సమస్య ఇంత దాకా వచ్చినట్లు తెలుస్తోంది! చంద్రబాబు దృష్టికి సమస్య వెళ్లినా, దానికి ముందు మూడు నెలలుగా జరుగుతున్న తంతు అసలు పేచీకి కారణమని తెలుస్తోంది! IAS అధికారులకు ప్రభుత్వంలో వివిధ హోదాల్లో వుండే రాజకీయ నాయకులకు మొదటి నుంచి పొసగదు! కొందరు సర్దుకుపోతుంటారు! కొందరు రాజీపడిపోతుంటారు! కొందరు మార్చేసుకుంటారు! మాట వినే వారిని తెచ్చుకోవడం పరిపాటి! జివి రెడ్డి నిజాయితీగల నాయకుడే అయినా కొంత రాజకీయ పరిజ్ఞానం తక్కువేనని చెప్పాలి! ఎక్కడా ప్రజల ద్వారా ఎంపికైన వ్యక్తి కాదు! ఎమ్మెల్యే అయిన నాయకుడు కాదు! అందుకే రాజకీయ పదవి పై అవగాహన లేక తన సొంత ఇమేజ్ పెంచుకునే ప్రయత్నం చేసినట్లు పార్టీ దృష్టికి వచ్చింది! రాజకీయ రంగంలో తనే గొప్ప రాజనీతిజ్ఞ అని భావించడం కూడా ఈ సమస్య ఇంత వరకు వచ్చిందనేది పార్టీ వర్గాల నుంచి వచ్చిన సమాచారం! జివి రెడ్డి చంద్రబాబును కలసినప్పుడు ఆయన దృష్టికి సమస్య తీసుకువచ్చినప్పుడు "సర్దుకు పోవాలి. నివేదిక వచ్చాక నిర్ణయం తీసుకుందాం" అన్నారు. అప్పటికే ప్రెస్ లో రావడం, ఐఎఎస్ అసోసియేషన్ భగ్గుమనడం, వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు అప్పటికే నివేదిక సమర్పించమని ఫైబర్ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ను ఆదేశించారు. ఆ విషయమే జివి రెడ్డి కి చెప్పడంతో ఆయనకు కోపం వచ్చింది! తనకు తెలియకుండా నివేదిక కోరడం అంటే, తనపై చంద్రబాబుకు నమ్మకం లేదనే నిర్ణయానికి వచ్చారు! అధినేత తనను నమ్మనప్పుడు పార్టీలో ఉండటం అనవసరం అని భావించారు. నేరుగా తన కార్యాలయానికి వచ్చి రాజీనామా చేశారు. జివి రెడ్డి మంచి సబ్జెక్ట్ వున్న విలక్షణ నాయకుడు! ఇందులో నో డౌట్! కానీ, రాజకీయ రంగం ఒక చదరంగం! రాజకీయ పార్టీ నడపడం అంత వీజీ కాదు! ప్రభుత్వంలోకి వచ్చినప్పుడు ఎన్నో రకాలుగా అందరినీ కలుపుకు పోవాల్సి ఉంటుంది.

# గోదావరిలో స్నానానికి వెళ్లి ఐదుగురు యువకులు మృతి

**తాళ్లపూడి,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడిలో విషాదం చోటుచేసుకుంది. గోదావరిలో స్నానానికి దిగి ఐదుగురు యువకులు మృతిచెందారు. మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 11 మంది యువకులు గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో లోతుగా ఉన్న ప్రదేశాన్ని గుర్తించకపోవడంతో వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగిపోయారు. ఈ క్రమంలో ఒకరినొకరు రక్షించుకునే ప్రయత్నంలో ఆ ఐదుగురూ గల్లంతై ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతులు టి.పవన్ (17), పి. దుర్గాప్రసాద్ (19), పి.సాయి కృష్ణ (19), ఎ. పవన్ (19), జి.ఆకాశ్ (19)గా గుర్తించారు. వీరంతా కొవ్వూరు, తాళ్లపూడి, రాజమహేంద్రవరంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు. యువకులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో విషాదఛాయలు అలముకున్నాయి. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవకుమార్ గాలింపు చర్యలను పర్యవేక్షించారు.

# 'మహా భక్తి చానల్' ప్రారంభోత్సవానికి హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు




**అమరావతి,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** మహా గ్రూప్ నుంచి ఇప్పటికే మహా న్యూస్ పేరిట వార్తా చానల్, మహా మ్యాక్స్ పేరిట ఎంటర్టయిన్ మెంట్ చానళ్లు ఉన్నాయి. తాజాగా ఈ మీడియా సంస్థ నుంచి భక్తి చానల్ వస్తోంది. ఈ చానల్ పేరు మహా భక్తి చానల్. ఇటీవలే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ఈ ఛానల్ లోగోను ఆవిష్కరించారు. నేడు శివరాత్రి సందర్భంగా గుంటూరు సమీపంలోని నాగార్జున యూనివర్సిటీ వద్ద మహా భక్తి చానల్ ప్రారంభోత్సవం జరిగింది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన రుద్రాభిషేకంలోనూ పాల్గొన్నారు. కాగా, చానల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన నిరంజని అఖాడా మహామండలేశ్వర్ స్వామి కైలాసానంద గిరి జీ మహరాజ్ కు చంద్రబాబు పాదాభివందనం చేసి ఆశీస్సులు అందుకున్నారు. ఇటీవల మహా గ్రూప్ అధినేత మహా న్యూస్ వంశీ మాట్లాడుతూ... ఆ దేవుడు ఆదేశించాడు... ఈ మహా వంశీ పాటిస్తున్నాడు... అంటూ తమ మహా భక్తి చానల్ ప్రారంభోత్సవంపై వ్యాఖ్యానించారు.


## PUBLIC NOTICE

I Gandrala Issac Raj, s/o Mathew, Azaraihpet, Nuziveedu,Eluru dist hereby declare that my original Transfer Certificate (TC) issued by Flaiz Memorial Higher Secondary school , Narsapur, bearing TC No. 2185 has been lost. Despite my best efforts, I have been unable to locate it.

If anyone finds it, kindly contact me at 8432395777. If no objections are received within 7 days, I will proceed to obtain a duplicate from the concerned institution.

**Gandrala Issac Raj**
8432395777

25-02-2025

# స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శక పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

● ఈ 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ● అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా భద్రతా చర్యలు ● 112 పోలింగ్ స్టేషన్లలోనూ వెబ్‌క్యాస్టింగ్‌కు ఏర్పాట్లు ● అన్ని పోలింగ్ స్టేషన్లకూ మైక్రో అబ్జర్వర్ల నియామకం ● పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా నిరంతర పర్యవేక్షణ ● ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను తావులేకుండా, పారదర్శకంగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. నగరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ లక్ష్మీశ సందర్శించి, ప్రక్రియను పరిశీలించారు. చెక్ లిస్ట్ ప్రకారం సామగ్రి అందుతోందో.. లేదో చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 112 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారులకు విజయవాడ, తిరువూరు, నందిగామలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర పోలింగ్ మెటీరియల్‌ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ మెటీరియల్‌కు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది లేదని.. 18 రూట్లలో సిబ్బందిని, మెటీరియల్‌ను తరలించేందుకు వాహనాలు, భద్రతా సిబ్బందిని నియమించడం



జరిగిందన్నారు. 78,063 మంది ఓటర్లు ఉన్నారని.. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశామని.. పోలీసు శాఖ ఆధ్వర్యంలో 450 మంది పోలీసు సిబ్బందితో పాటు తక్షణ స్పందన బృందాలు అందుబాటులో ఉంటాయన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతోనూ ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి, సందేహాలను నివృత్తి చేసినట్లు తెలిపారు.

**అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ క్యాస్టింగ్:** అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్‌క్యాస్టింగ్‌తో పాటు మైక్రో అబ్జర్వర్లు ఉంటారని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. పోలింగ్ స్టేషన్లలోని పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ సజావుగా పోలింగ్ జరిగేలా చూడటం జరుగుతుందన్నారు. ఈవీఎం కాకుండా బ్యాలెట్ పేపర్‌తో ఎన్నిక జరగనున్నందున సిబ్బందికి రెండుదశల్లో పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ల నిర్వహణపై సమగ్ర శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పటిష్ట భద్రతతో బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చడం జరుగుతుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు జిల్లాలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు మీడియా కీలక భాగస్వామ్యం అందిస్తోందని.. ఇదేవిధంగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఓటర్లు, అధికారులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు



**కాకినాడ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** మహాశివరాత్రి సందర్భంగా నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు సారధ్యంలో స్థానిక శివాలయాల్లో అభిషేకాలు చేసారు. అనంతరం అన్న ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ 1006వ రోజు భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈసందర్భంగా సుబ్బు మాట్లాడుతూ వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ, కాకినాడ నగర ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్, పత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్, ఫౌండేషన్ సభ్యులుఉభయ గోదావరి జిల్లాల ఫౌండేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన రెడ్డి శివరామకృష్ణకి అభినందనలు తెలిపారు. అన్నప్రసాద వితరణకు సహకరించిన రెడ్డి శివరామకృష్ణకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్ మండపాక నాగబాబు అన్నపూర్ణ సలీం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శివరాత్రి మహోత్సవాలు..



**కాకినాడ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. కాకినాడ న్యూ పోర్టు రైల్వేస్టేషన్ ఎదురుగా గల శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి సుబ్రహ్మణ్య శివాచార్య ఆధ్వర్యంలో స్వామి వారికి లింగోద్భవ కాలం నుంచి సువర్ణ జల పాశుపత లక్ష రుద్రాభిషేకం,రుద్రాక్ష అభిషేకం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే తూరంగి శివాలయంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అద్దంకి వీరబాబు, ఈవో చిట్టావరుల సత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దేవాలయం వీధి, రామారావు పేట శివాలయం, కాకినాడ రూరల్ మండలంలో పలు శివాలయాల్లో భక్తులు తెల్లవారుఝాము నుండి శివునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

# టీడీపీ ముస్లింల పక్షపాతిగా ఉండాలంటే వక్ఫ్ బిల్లుపై వ్యతిరేకత చూపాలి - మా అధ్యక్షుడు జవహర్ ఆలీ




**కాకినాడ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** ముస్లింల పక్షపాతిగా టీడీపీ చెప్పుకోవాలంటే వక్ఫ్ బిల్లును పార్లమెంట్లో వెనక్కు తీసుకునేలా వ్యవహరించాలని ముస్లిం అడ్వకేట్ అసోసియేషన్ (మా) కోరింది. పార్లమెంట్లో ఈ బిల్లు ఆమోదం పొందకుండా ఆపగల బలం టీడీపీ కూటమికి ఉందని అందువల్ల ముస్లిం ప్రయోజనాలు కాపాడాలని మా అధ్యక్షుడు మహమ్మద్ జవహర్ అలీ సూచించారు. బుధవారం జేఎన్టీయూ వద్ద ఉన్న మేవా ఫంక్షన్ హాల్లో మా ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జవహర్ ఆలీ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని దీనికి రాష్ట్ర ప్రభుత్వం చట్టరూపం కాకుండా ఉపసంహరించేలా చేయాలని చెప్పారు. ఈ సవరణ బిల్లు వల్ల ముస్లిం ఆస్తులు, ముస్లిం సమూహం పైన తీవ్ర ప్రభావం చూపుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సవరణల వల్ల ఒక వక్ఫ్ బోర్డులో స్వతంత్రం తగ్గించి వాటి నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ అజమాయిషి పెరగడమే కాక ఆస్తుల పరిరక్షణకు హానికరంగా మారుతాయన్నారు. ఈ బిల్లును వక్ఫ్ బోర్డుతో పాటు ముస్లిం సంఘాలు ఇతర పౌర సమాజ సంస్థలు వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణల కోసం 31 మంది ఎంపీలతో సంయుక్త పార్లమెంటు కమిటీ ఏర్పాటు (జెపీసి) వేసిందని వీరు బిల్లును సమగ్రంగా పరిశీలించి ముస్లిం పెద్దల అభిప్రాయాలను సేకరణ చేస్తారన్నారు. ఆ విధంగా ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంట్ కమిటీలో అత్యధికమంది పాలకపక్షాల వారు ఉండటం వల్ల ఈ బిల్లు వారికే అనుకూలంగా చెందే అవకాశం ఉందన్నారు. ఈ బిల్లు సవరణలు చేస్తే వక్ఫ్ ఆస్తులను భూకబ్జా, మాఫియాలు ప్రోత్సహించేందుకు అవకాశం ఉందని పలు మసీద్ కమిటీలు, స్వచ్ఛంద సంస్థలు ఆరోపించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుటిల ప్రయత్నాన్ని పార్లమెంటులో టీడీపీ కూటమి ప్రభుత్వం ఉపసంహరించేలా చేయాలని ఆలీ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మా సభ్యులు ఎస్ ఎజాజుద్దీన్, మహమ్మద్ ఇక్బాల్ ఇక్బాల్ ఆలీ, ఆల్తాఫ్ మహమ్మద్, మహమ్మద్ సియాజుద్దీన్, సయ్యద్ సాలార్, దీన్ తదితరులు పాల్గొన్నారు

# శివుని సన్నిధిలో శివ సుబ్రహ్మణ్యం దంపతులు



**విస్సన్నపేట,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కొండ పర్వ గట్టుపై వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల( మహాశివరాత్రి) కళ్యాణ మహోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి గుత్తా శివ సుబ్రహ్మణ్యం దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మల్లన్న సన్నిధిలో వైసిపి పెద్దలు



**విస్సన్నపేట,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొండ పర్వ గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయంలో మల్లయ్య స్వామిని వైసిపి తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి నల్లగట్ల స్వామిదాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, గొట్టిపూళ్ల బుచ్చినాయన,కొండ పర్వ గ్రామ సర్పంచ్ గొట్టిపూళ్ళ రమేష్ బాబు, మాజీ సహకార సంఘం అధ్యక్షులు జి చంద్రశేఖర రావు మాజీ ఎంపిపి భుక్యారాణి, వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్.వి కుటుంబరావు మండల బీసీ నాయకులు కోట శీను శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వార్ల కళ్యాణ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.



యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ బుదవారం బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి దర్శనం చేసుకుని, వేద పండితుల ద్వారా ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ ముచ్చేర్ల ఆంజనేయులు యాదవ్ రాములన్న కి అమ్మవారి ప్రసాదం అందచేయగా రాష్ట్ర అధికార ప్రతినిధి జి శ్రీనివాస్ యాదవ్ మరియు వినోద్ యాదవ్ పాల్గొన్న చిత్రం
-హైదరాబాద్,
ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :

# అంగరంగ వైభవంగా వెండి తాపడం ఆవిష్కరణ

**పెడన,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** కన్నుల పండువగా శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ ఆగస్తేశ్వర స్వామి దేవస్థాన గర్భాలయ ద్వారానికి వెండి తాపడం ఆవిష్కరణ. పెడన పట్టణంలోనీ ప్రసిద్ధి చెందిన శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ ఆగస్తేశ్వర స్వామి వారి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన గర్భాలయ ద్వారానికి వెండి తాపడ ప్రారంభ మహోత్సవం శివరాత్రి పర్వదినాన సింగరాజు వంశీయులచే ప్రారంభోత్సవం జరిగింది . బుసం అగస్త్యయ్య దంపతులు విరాళంతో అభివృద్ధి కమిటీ వారు తయారు చేయించిన స్వర్ణ నామాలను పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ చేతుల మీదుగా స్వామి వారికి సమర్పించటం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు గూడూరు అగస్థయ్య గారు,అర్చకులు శివ స్వామి వారికి అలంకరించగా బంగారు నామాలతో స్వామి వారు దేదీప్య రూపంతో దర్శనమివ్వగా భక్తులు పరవశించుట జరిగింది ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం స్వామి వారికి అభిషేకాలు ప్రత్యేక పూజల జరిగినవి పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ శివాలయం అభివృద్ధి కమిటీ ప్రకటించిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వెండి తాపడం



పనులను ప్రకటించిన అనతి కాలంలోనే ఛైర్మన్ బళ్ల ప్రసాద్ నాయకత్వములో వేగవంతంగా దాతల సహకారంతో ఏర్పాటు చేయటం అభినందనియమని అన్నారు. శివరాత్రి పర్వదిన సందర్భంగా అభివృద్ధి కమిటీ కి దాతలకు, ప్రజలందరికీ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా కలగాలని కోరారు. సింగరాజు వంశస్థులు వెండి తాపడం,అభివృద్ధి పనుల నిమిత్తం రూ.40 వేలు చెక్కును శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ చేతుల మీదుగా అభివృద్ధి కమిటీ కి అందజేశారు అనంతరం ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ శింగరాజు వంశీయులకు మరియు కమిటీ సభ్యులకు వేద ఆశీర్వచనం అందించి తదుపరి గంధం తాంబూలాలు అందించారు. అనంతరం ప్రసాదాల వినియోగం జరిగినది ఈ కార్యక్రమాలలో మాజీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు దంపతులు పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, కార్య నిర్వహణ అధికారి కృష్ణారావు,17వ వార్డు కౌన్సిలర్ మెట్ల గోపి, అభివృద్ధి కమిటీ సభ్యులు కట్టా హేమ-సుందర మూర్తి చందన నారాయణరావు ఇమ్మడి నాగ పోతరావు, మామిడి ప్రసాదరావు కొత్త నవీన్ కుమార్ వీణం శ్రీనివాస్ పడమట బలరాం,కొరుమిల్లి వెంకటస్వామి కమ్మగంటి వెంకటేశ్వరరావు బూసం ఆనందరావు పడవల పైడిరాజు మల్లంపల్లి శ్రీనివాస రావు,కొల్లూరి రాధాకృష్ణ గుప్త,కట్టా మల్లయ్య ఎమ్ కే సుబ్బారావ ఏనుగుల చిన్నికృష్ణ సింగరాజు వంశస్థులు మల్లంపల్లి వంశస్థులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# తెలుగింటి ఆడపడుచుల క్షేమ సమాచారాలను తెలుసుకున్న మండల టిడిపి అధ్యక్షులు



**విస్సన్నపేట,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొండపర్వ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల కళ్యాణం మరియు తిరణాల సందర్భంగా ఆలయ కమిటీ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు పాల్గొన్నారు. తిరుణాల సందర్భంగా గ్రామంలోకి వచ్చిన ఆడపడుచులను పేరుపేరున పలకరించి వారి క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య స్వామి, సామాజిక కార్యకర్త బోట్ల శివ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి యాత్రికులకు పులిహోర పంపిణీ



**పిఠాపురం,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ శ్రీరామ హిందూ ఆధ్యాత్మిక సమాజ సేవా సంఘం తరపున మహాశివరాత్రికి పిఠాపురం పాదగయ క్షేత్రానికి వచ్చే భక్తులకు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మాధవస్వామి కోనేరు వద్ద సుమారు వెయ్యి మందికి పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక, అధ్యక్షులు విజయ జనార్ధనాచార్యులు మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన సంఘం సభ్యులకు అభినందనలు తెలుపుకుంటూ ప్రతి సంవత్సరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వీరబాబు,అప్పలరాజు, బాబు, శ్రీను, రాజు,చెరుకుపల్లి శ్రీరామ్మోహన్, గౌరవ అధ్యక్షులు సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు గన్నవరం మానవత ఆర్థిక సాయం



**గన్నవరం,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఇద్దరు అనారోగ్య బాధితులకు వైద్య ఖర్చులు నిమిత్తం, నిరుపేదలు ఐదుగురికి ఆర్థికసాయం అందించింది. సెల్యులాయిడ్స్ వ్యాధితో బాధపడుతున్న కొచ్చర్లకోట వీర రాజ శేఖర్ కు, రూ. 5 వేలు, థైరాయిడ్ కారణంగా ఊబకాయంతో బాధ పడుతున్న పొదిలి రామకృష్ణకు రూ. 5 వేలు, అలాగే ఐదుగురు నిరుపేదలకు నెలకు సరిపడ నిత్యావసర వస్తువుల కిట్లను వారి నివాసాలకు తీసుకువెళ్లి అందజేసింది. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు మదుపల్లి బాలకృష్ణ మూర్తి, కార్యదర్శి కర్రా వరప్రసాద్, కోశాధికారి పొట్లూరి రామకృష్ణారావు, సంయుక్త కార్యదర్శి వీసం ప్రసాదరావు, ఎగ్జిక్యూటివ్ హెల్త్ మామిడి రాధిక, ఎగ్జిక్యూటివ్ అవేర్నెస్ వి వి కృష్ణమోహన్, వడ్లమూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో జాతీయ భద్రతా వారోత్సవాలు ప్రారంభం

● వారం పాటు భద్రత అవగాహనా కార్యక్రమాలు, పోటీలు




**తిరుపతి,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు బుధవారం శ్రీసిటీలో ప్రారంభమైంది. శ్రీసిటీ ప్రెసిడెంట్ సతీష్ కామత్ జెండా ఊపి లాంఛనంగా దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీసిటీ సిబ్బంది మరియు స్థానికులకు ఈ కార్యక్రమం ప్రాధాన్యతను వివరించి, వారిచే భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో యాక్సిడెంట్లు, ఇతర ప్రమాదాలు నివారించడానికి భద్రతా అంశాలపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు అవగాహన పెంచడమే ఈ భద్రతా వారోత్సవాల లక్ష్యం అన్నారు. పని ప్రదేశాలలో అధికశాతం ప్రమాదాలు అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్ల సంభవిస్తాయన్న ఆయన, దీనిని నివారించేందుకు శ్రీసిటీ, పరిశ్రమలు కలసి తరచూ తమ ఉద్యోగులు, కార్మికులకు భద్రత పట్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ ఎన్.శేఖర్, సెక్యూరిటీ & విజిలెన్స్ హెడ్ వై.రమేష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రమాదాల నివారణకు కోసం చేపట్టాల్సిన ముందస్తు భద్రతా చర్యల ఆవశ్యకతను వివరించారు. భద్రతా వారోత్సవాలలో భాగంగా వారం రోజుల పాటు వివిధ అవగాహనా కార్యక్రమాలతో పాటు శ్రీసిటీ ఉద్యోగులు, ఈ ప్రాంతంలోని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ తదితర పోటీలు నిర్వహించనున్నట్లు శ్రీసిటీ మేనేజర్ నరేంద్రబాబు తెలిపారు. మార్చి 4 న ముగింపు ఉత్సవం జరుగుతుందన్నారు.

# హర హర...శంభో శంకర





**పిఠాపురం,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** జన్మకు ఒక శివరాత్రి అనే నానుడి.. దక్షిణ కాశిగా ప్రసిద్ధిగాంచిన మహా పుణ్యక్షేత్రమైన పాదగయ క్షేత్రం నందు మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని భక్తులు క్షేత్రమునకు బుధవారం పోటెత్తారు. తెల్లవారు జాము నుండే భక్తులు క్షేత్రముకి విచ్చేసి తొలిత పుష్కరిణిలో పుణ్య స్థానాల ఆచరించి, అనంతరం క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ కుక్కుటేశ్వర స్వామివార్లను ,అమ్మ రాజరాజేశ్వరి అమ్మ వార్లను, శక్తి పీఠాల్లో పదో పీఠంగా నిలిచి ఉన్న పురోహూతిక అమ్మవార్లను, దత్తాత్రేయ స్వామివార్లను భక్తులు దర్శించుకున్నారు. మహా పర్వదినాన పునస్కరించుకుని క్షేత్రం అర్చకులు విశిష్టతమైన అభిషేకాలు స్వామివార్లకు నిర్వహించారు భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పుష్కరిణి పుణ్య స్థానాల వద్ద పటిష్టమైన భద్రత కలుగజేస్తూ క్యూలైన్ ద్వారా స్వామివార్ల దర్శనానికి అత్యంత ప్రాధాన్యత కలుగజేస్తూ పలు సౌకర్యాలపై ఆలయ కార్యనిర్వాహణాధికారి జగన్మోహన్ శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ద తీసుకుంటూ భక్తులకు త్రాగునీరు, చంటి పిల్లలకుపాలు, ఉచిత ప్రసాద వితరణ కలుగజేశారు. మహా శివరాత్రి పర్వదినాన పురస్కరించుకుని క్షేత్రము నందు కాకినాడ ఎస్పి బిందు మాధవ్ పర్యవేక్షణలో పుష్కరిణి, దేవాలయ పరిసరాలు, అంతరాలయము , ట్రాఫిక్ పార్కింగ్ ప్రదేశాలు వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు అధికారులుతో కాకినాడ ఎస్డిపిఓ, ఏఎస్పీ మునిష్ దేవరాజ్ పాటిల్, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్, ఎస్సైలు పర్యవేక్షించారు. పట్టణంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

# హరహర మహాదేవ..శివనా మస్మరణలో భక్తులు..

● స్వామివారికి పట్టు వస్త్రాలు ● సమర్పించిన ఆలయ ఈవో సింగనపల్లి శ్రీనివాసరావు....... ● స్వామివారిని దర్శించుకుని అఖండ అన్న సమారాధన లో పాల్గొన్నఎమ్మెల్యే కాగిత ....





**కృత్తివెన్ను,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గుడిదిబ్బ గ్రామంలో కొలువైయున్న శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేంద్ర స్వామి ఆలయ ప్రాంగణం మరియు కృత్తివెన్ను గ్రామం మొత్తం శివన్నామస్మరణతో మార్మోగింది భక్తులు తెల్లవారుజాము నుంచే తండోపతండాలుగా ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు దేవాదాయ శాఖ తరపున స్వామివారికి ఆలయ కార్య నిర్వహణ అధికారి అయిన శింగనపల్లి శ్రీనివాసరావు సతీ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించారు శివరాత్రి ఉత్సవాల సందర్భంగా పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తన సతీమణి శిరీషతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేసి ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు తదనంతరం అఖండ అన్న సమారాధనలో పాల్గొన్నారు ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి



**కంకిపాడు,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** ఉమ్మడి గుంటూరు కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియలో భాగంగా గురువారం నిర్వహించడానికి మండలంలోని కంకిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని అధికారులు బుధవారం పరిశీలించి ఏర్పాట్లను పూర్తి చేశారు. ఓటింగ్ సరళిలో పాల్గొనే పట్టాభద్రులు తమ గుర్తింపు కార్డును విధిగా పోలింగ్ కేంద్రానికి తీసుకురావాలని తహసీల్దార్ తెలిపారు. వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకొని పట్టభద్రులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మంచినీటి సదుపాయం, టెంట్లను ఏర్పాటు చేశారు. సుమారు మండలంలో 2090మంది పట్టభద్రులు ఎన్నికలలో తమ ఓటును వినియోగించుకుంటారు. దీనికి గాను మూడు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలపారు.

## శివయ్య ఆశీస్సులతో రామగుండాన్ని మహాద్భుతంగా తీర్చిదిద్దుతా!!

**భక్తుల ఆనందం కోసం శివాలయాలలో ప్రత్యేక పూజలు**

**జాగారం సమయంలో భక్తిరస కార్యక్రమాలు**

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 26 (వార్తాప్రభ ప్రతినిధి)**శివయ్య ఆశీస్సులతో రామగుండాన్ని మహాద్భుతంగా తీర్చిదిద్దుతా అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు బుధవారం మహాశివరాత్రి సందర్భంగా సతీ సమేతంగా రామగుండం నియోజకవర్గం పరిధిలోని వివిధ శివాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఎమ్మెల్యే దంపతులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గోదావరిఖని కోదండ రామాలయంలోని శివాలయంలో, జనగామ త్రిలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేసినట్లు తెలిపారు. జాగారం సమయంలో రాత్రివేళ భక్తి రస కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను తిలకించి శివయ్య అనుగ్రహం పొందాలి అని సూచించారు.

## అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గురువారం జరగనున్న ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ లో అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తన ఓటు హక్కును వినియోగించుకొని విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ ప్రశాంతమైన వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఏడు రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి రూటుకి ఒక సెక్టార్ అధికారి మరియు ఒకటు రూట్ ఆఫీసర్ను నియమించడం జరిగిందని తెలిపారు. పిఓలు మరియు ఏపీవోలకు పోలింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చేపట్టవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఓటర్లుఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ఉండవు. బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుంది.బ్యాలెట్ పేపర్ పై పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు, ఫొటో ఉంటాయి.ప్రాధాన్య క్రమంలో ఓటరుకు నచ్చిన అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడి లో "1" నెంబరు వేయాలి. ఎన్నికల. అధికారులు ఇచ్చిన వాయిలెట్ పెన్నుతో మాత్రమే వేయాలి అని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఎన్నికల సంఘం అనుమతించిన ఏదేని గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు వారి యొక్క క్రమ సంఖ్య వివరాలు తెలిసే విధంగా పోలింగ్ కేంద్ర వద్ద ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలనలలో కలెక్టర్ వెంట ఎలక్షన్ సూపర్డెంట్ దారా ప్రసాద్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కార్పొరేట్ క్వాలిటీ జియం గా మేకల కనకయ్య

**ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు**



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, ఫిబ్రవరి 26 కొత్తగూడెం కూలీలైన్ హై స్కూల్ 1979 ,1980 టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థులలో ఒక్కరైనా మేకల కనకయ్య క్వాలిటీ జనరల్ మేనేజర్ గా సింగరేణి నందు ప్రమోషన్ తీసుకున్న సందర్భంగా తోటి పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో రైటర్ బస్తీలోని వారి నివాసంలో దంపతుల ఇద్దరిని శాలువతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి స్నేహితుడు ఎంత గొప్ప స్థాయికి ఎదగడం మాకు చాలా సంతోషంగా ఉందని ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. .ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య వెంకటేశ్వర్లు బాలిశెట్టి సుందర్ రాజు, సత్యనారాయణ సూర్యనారాయణ శంకర్ నారాయణ గాజసలావుద్దీన్ రవి డాంగే ఇబ్రహీం మిత్రులు తదితరులు పాల్గొనినారు

# శివ శివ ఏమిటి ఈ గోస!!

● పుణ్య స్నానాలకు నీళ్లు కూడా కరువాయే ● క్షమించు శివయ్య... మళ్ళీ వస్తాం ● అఖండ భక్తజనానికి భరోసాగా నిలుస్తాం ● మాజీ ఎమ్మెల్యే చందర్

**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 26 (వార్తాప్రభ ప్రతినిధి)**శివ శివ ఏమిటి ఈ గోస అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్. ఈ మేరకు బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ఎండిన గోదావరి నదిని పరిశీలించి, భక్తుల ఇక్కట్లను గమనించి ఆందోళన వ్యక్తం చేస్తూ మీడియాతో మాట్లాడారు. శివరాత్రి జాగారం ఉండే భక్తులకు పుణ్య స్నానాలు ఆచరించడానికి నదిలో నీళ్లు కూడా కరువాయే అని తీవ్ర బాధను వ్యక్తం చేశారు. క్షమించు శివయ్య... మళ్ళీ వస్తాం.... కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానంను ప్రజలు బొంద పెట్టే రోజులు త్వరలోనే రానున్నాయని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో అఖండ భక్తజనానికి భరోసాగా నిలుస్తాం అని అన్నారు.



# మహా శివుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**- శాసనసభ్యులు గాంధి ప్రత్యేక పూజలు**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ):**మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీ లో గల మంజునాథ స్వామి,సంతోషిమాత,వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,పరమేశ్వరునికి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అభిషేకం చేశారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం అతి పవిత్ర దినం. శివుడికి అత్యంత ఇష్టమైన రోజు , శివరాత్రి నాడు వాడ వాడల రోజు వారీ ఉపవాస దీక్షల తో,జాగారం తో వేడుక చేసుకుంటారు.ఆ పరమ శివుడిని ఆరాధిస్తూ పర్వశించే పవిత్ర రోజు మహా శివరాత్రి రోజు అని,ఉపవాసాలు,జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని కొలిచే పర్వదినం మహా శివరాత్రి.ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనసారా ప్రార్థిస్తూ..మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేశారు.అదేవిధంగా శివుడు మహా తపస్వి, లోక క్షేమం కోసం చేసే తపస్సు అది, ఏ మంచి పని అయిన దీక్ష తో ఓ తపస్సులా ఆచరించాలని దేనికి చలించరాదు అని,ఈ విశిష్టతనే శివతత్వం బోధిస్తుంది అని,శివ శబ్దం మంగళాత్మకం అని, అందుకే శివుడు అనే పేరు ఎన్నో శుభాలను సూచిస్తుంది.శుభాలన్నీ గుణాలే,అనేక గుణాలకు నిలయుడైన వాడు శివుడు,ఆయనను లోకమంతా ఆరాదిస్తుంది అని,శివ నామాన్ని జపిస్తుంది,ఆయన దర్శనం కోసం తపిస్తుంది అని,ఇదే శివతత్వం అని మహా శివరాత్రి పర్వదిన ప్రత్యేకం అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు,హరినాథ్,పురెందర్ రెడ్డి, నర్సయ్య,అల్లం మహేష్,ఎల్లం నాయుడుమరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఏం.పి.గా గెలవడం మన అందరి అదృష్టం

**-కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలలో బిజెపి నేత ఎం రవి కుమార్ యాదవ్.**




**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ):**కొండాపూర్ మసీదు బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ రవికుమార్ యాదవ్ సమక్షంలో పేదల పాలిట పెన్నిధి, నిరుపేదల పక్షపాతి కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి పార్టీ సీనియర్ నాయకుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి 2023-24 సంవత్సరంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని మొదటి ఉత్తీర్ణత మార్కులు పొందిన విద్యార్థిని,విద్యార్థులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంటుకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంటు సభ్యులుగా గెలవడం మనందరం చేసుకున్న అదృష్టం అని తెలుపుతూ ఆయనకు ప్రభుత్వ పాఠశాలలన్న,పేద విద్యార్థుల అన్న ఎనలేని ప్రేమ అభిమానాలు ఉంటాయని ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంటు పరిధిలో ఎన్నో ప్రభుత్వ పాఠశాలలకు ఆయన సొంత ఖర్చులతో అదనపు తరగతి గదులు, టాయిలెట్స్,నిరుపేద,విద్యార్థిని పై చదువుల కోసం వారి ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు అని తెలుపుతూ,మన భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఉత్తమ పార్లమెంటు సభ్యులుగా పనిచేస్తూ మన నియోజకవర్గానికి కూడా పెద్ద ఎత్తున నిధులు రాబడుతూ అభివృద్ధి,సంక్షేమ పథకాలపై దృష్టి సాధిస్తున్నారని తెలిపారు.వారికి దేశం మీద,పేద ప్రజల మీద ఉన్నటువంటి ప్రేమ అభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ కార్యకర్తల,సీనియర్ నాయకుల తరఫున శుభాకాంక్షలు తెలుపుతూ వారు భవిష్యత్తులో మరెన్నో పదవులను పొంది ఈ పేద ప్రజలకు సేవ చేసే విధంగా ఆ భగవంతుడు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలను కల్పిస్తూ నిండు నూరేండ్ల జీవితం కొనసాగించాలని మనసారా కోరుకుంటున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుచ్చి రెడ్డి,వసంత్ యాదవ్,రామరాజు,నర్సింగ్ యాదవ్,కేశవ్ రామ్ రెడ్డి, వెంకటస్వామి రెడ్డి,మహేష్ యాదవ్,రాధాకృష్ణ యాదవ్ , రాజేష్ గౌడ్,లక్ష్మణ్,వంశీ రెడ్డి, కిషోర్,జితేందర్,శివా సింగ్ , గోపాల్ రావు,కమలాకర్ రెడ్డి ,ప్రసాద్,వినోద్ యాదవ్, బాబు, శ్రీనివాస్,శివారెడ్డి,అశోక్, రవి,శ్రీనివాస్ యాదవ్,రాము, రాజు,రెడ్డమ్మ, జ్యోతి,సురేష్ చాంద్ ,రాయల్ మొదలగు వారు పాల్గొన్నారు.

# పరిమళించిన "కరుణా హృదయం" సేవ!!

● పుట్టినరోజున అనాథ పిల్లలకై పుణ్యకార్యం ● పండ్లు, స్వీట్లు, 25 కేజీల బియ్యం అందజేత ● "సుమలత" సున్నిత మనస్తత్వంకు పిల్లల శుభాకాంక్షలు





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 26 (వార్తాప్రభ ప్రతినిధి)** "కరుణా హృదయం" సేవ పరిమళించినది. పుట్టినరోజున అనాధ పిల్లలకై చేపట్టిన పుణ్యకార్యం పలువురి ప్రశంసలకు వేదిక అయినది. వివరాల్లోనికి వెళితే..... రామగుండం నగర పాలక సంస్థ 8వ కాలనీకి చెందిన సీనియర్ బిజెపి నాయకులు కొమ్ము గట్టయ్య ప్రథమ కోడలు సుమలత జన్మదిన సందర్భంగా తన భర్త కొమ్ము రాజ్ కుమార్ చిరకాలం గుర్తుండిపోయే సర్ప్రైజ్ బర్త్ డే గిఫ్ట్ ఇచ్చారు. జన్మదిన వేడుకలను ఇంట్లో నిర్వహించకుండా గోదావరిఖని విట్టల్ నగరులో గల అమ్మ పరివార్ అనాధ పిల్లల ఆశ్రమంలో నిర్వహించి చిన్నారుల నడుమ కేక్ కట్ చేసి.... స్వీట్లు, పండ్లు పిల్లలకి పంచి పెట్టారు. అనంతరం వారి అవసరాల నిమిత్తం 25 కేజీల బియ్యం అందించారు. ఈ సందర్భంగా కొమ్ము సుమలత మాట్లాడుతూ.... వేడుకల పేరిట ఎవరి సంతోషం కోసం వారు సెలబ్రేషన్స్ చేసుకునే బదులు సమాజంలో ఉన్న అన్నార్తుల, నిరుపేదల, యాచకుల, అనాథల అవసరాలు తీర్చే ఆలోచన స్వీయ ఆనందాన్ని కలగ చేస్తుందని అన్నారు. చిన్నారుల నడుమ కుటుంబ సభ్యుల వలె జన్మదిన వేడుకలు జరుపుకోవడం నిజంగా తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు..... అలాంటి అనుభూతిని, ఆనందమైన క్షణాలను అందించిన తన భర్త రాజ్ కుమార్ యాదవ్ ఆలోచనలను రాబోవు రోజుల్లో సైతం కొనసాగిస్తానని సంతోషం వ్యక్తం చేశారు. "సుమలత" సున్నిత మనస్తత్వంకు పిల్లలు చప్పట్లతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ పుణ్యకార్యంలో ఆశ్రమ నిర్వాహకులు మంద నాగరాజు, కరణ్ కుమార్ , చిన్నారులు పాల్గొన్నారు.

# హనుమన్ నగర్ లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు.



**కూకట్ పల్లి,ఫిబ్రవరి 26(వార్తాప్రభ):**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమాన్ నగర్ లోని శివాలయంలో భక్తులు భక్తుశ్రద్ధలతో ఉదయం5 గం నుండి పూజలు అభిషేకాలతో ఉన్న ఆలయాలు సాయంత్రం వేళ ఉపవాసం విడవడానికి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని ఉపవాస దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు విఠల్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసాం అన్నారు. కార్యక్రమంలో పరమేష్ గౌడ్,రామ్ రెడ్డి, విటల్, విరేష్ యాదవ్, సోపన్ రావు,జోగారావు, కాలనీవాసులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## వార్తా ప్రభ హైదరాబాద్

## సుజాతనగర్ సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

***మహా అన్నదాన కార్యక్రమం గురువారం నాడు జరుపబడును***



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మండల కేంద్రంలో మహా శివరాత్రి పర్వదిన సందర్భ ంగా ఉత్తరవాహి నది తీరాన ఉన్న శ్రీ సోమేశ్వర్ ఆలయంలో పర్యవేక్షణ అధికారి ఈవో హరిచంద్ర శేఖర్ ఆధ్వర్యంలో పూజారి చొప్పకట్ల జనార్ధన్ శర్మ తెల్లవారుజాము నుంచి భక్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ సోమేశ్వర స్వామి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు దైవ దర్శనం వచ్చినవారికి సుజాతనగర్ పోలీస్ వారు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు గురువారం నాడు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు

## వేలాల జాతర బందోబస్తు పకడ్బందీగా!!

● జాగారం సమయంలో అదనపు సెక్యూరిటీ

● రద్దీ దృష్ట్యా భక్తులు పోలీసులకు సహకరించాలి

● రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్





**పెద్దపల్లి/ రామగుండం: ఫిబ్రవరి 26 (వార్తాప్రభ ప్రతినిధి)**వేలాల జాతర బందోబస్తు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు బుధవారం మహాశివరాత్రి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రాంతంలోని మంచిర్యాల జిల్లా, జైపూర్ మండలం వేలాల జాతరను సందర్శించి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు సీపీ. ఈ సందర్భంగా గట్టు మల్లన్న స్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం సీపీ మీడియాతో మాట్లాడుతూ.... జాగారం సమయంలో రాత్రివేళ అదనపు సెక్యూరిటీతో గస్తీ కాస్తమని తెలిపారు. రద్దీ దృష్ట్యా భక్తులు పోలీసులకు సహకరించాలి అని కోరారు. వాహనాల రాకపోకలకు సంబంధించి ట్రాఫిక్ సిస్టం పకడ్బందీగా నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు.

## శివరాత్రి సందర్భంగా శిల్పా రామం లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో శివరాత్రి పండుగ పురస్కరించుకొని సిద్ధ నాట్య కళా సమితి సుధామాల,వాణి రమణ,రేణుక ప్రభాకర్, చంద్రశేఖర్,అడపా భరణి,నళిని రమణ ఆధ్వర్యం లో " నాట్యఅంజలి "ఉత్సవాన్ని నిర్వహించారు.గురువులు సుందరి రవి చంద్ర,డాక్టర్ పేరిణి కుమార్,హైమావతి,జయ కవి,శిరీష,బాలాజీ,శ్రీవల్లి రావు,నివేదిత,శృతికిరణ్ శిష్య బృందాలు లింగాష్టకం,శివ స్తుతి, భో శంభో,రవాణా కృత శివ తాండవం,శంకర గిరిజ పతి, గంగాధరవర,అంగీకారం భువనం,పంచమూర్తి కౌతం, కాలభైరవాష్టకం అంశాలను ప్రదర్శించి మెప్పించారు.యక్షగాన కంఠీరవ డాక్టర్ పసుమర్తి శేషు బాబు,నాట్య మయూరి డాక్టర్ సత్య ప్రియా ముఖ్య అతిధులుగా విచ్చేసి గురువులను,కళాకారులను అభినందించారు.



# ఎడిటోరియల్

## ఎన్డీయే కూటమి పవర్ ఫుల్లేనా...జగన్ కి నో చాన్సేనా ?

రాజకీయాల్లో ఎవరికీ తెలియని మ్యాజిక్కులు ఉంటాయి. మ్యాథమెటిక్స్ కూడా ఉంటుంది. ఎందుకంటే ముందే చెప్పుకున్నట్లుగా ఇది పాలిటిక్స్. దీనిని ట్విస్ట్ చేసి పాలిట్రిక్స్ అని కూడా అంటారు. అయితే ఈ ట్విస్టులు ట్రిక్కులు మ్యాజిక్కులు మేథమెటిక్స్ అన్నీ చేసేది తామే అని రాజకీయ పార్టీలు అనుకుంటాయి. కానీ నిజానికి చూస్తే ఇవన్నీ చేసేది ఓట్లు వేసే ఓటర్లు. వారి చేతిలోనే అందరి జాతకాలూ ఉంటాయి. వారు తలచుకుంటే తిమ్మిని బమ్మిగా చేస్తారు, లేకపోతే తీసి అవతల పడేస్తారు. అయితే గెలిచినపుడు తమ వ్యూహాలు పారాయని ఓడినపుడు బెడిసాయని రాజకీయ పార్టీలు విశ్లేషణ. తనదైన ధోరణిలో సంతృప్తి పడుతూ ఉంటాయి. విషయానికి వస్తే ఏపీలో గత మూడు ఎన్నికలను ఒక్కసారిగా పరిశీలించుకుంటే జనాలు కోరి గెలిపించిన పార్టీలకే అందలాలు దక్కాయి. అంతే తప్ప ఎత్తులు పొత్తులు జిత్తులు ఇవన్నీ ఆ తర్వాత మాటే అని అర్థమవుతుంది. ఇక 2014లో చూసుకుంటే బీజేపీ టీడీపీల మధ్య పొత్తు ఉంది. జనసేన మద్దతు ఇచ్చింది. దాంతో ఆ పొత్తు ఫలించింది అన్నది ఒక విశ్లేషణ. నిజానికి దీని కంటే కూడా మరో ఫ్యాక్టరే ఆ ఎన్నికల్లో పనిచేసిందని చెప్పాలి. కేంద్రంలో ఫ్రెష్ లుక్ గా నరేంద్ర మోడీ కనిపించారు. ఏపీలో అడ్డగోలు విభజనతో అల్లాడుతున్న జనాలకు సైబరాబాద్ సృష్టికర్తగా బాబు కనిపించారు. పవన్ పొలిటికల్ ఎంట్రీ కూడా దానికి ఊతమిచ్చింది. అలా అప్పట్లో ఈ కాంబో సూపర్ హిట్ అయింది అన్న విశ్లేషణ నాణానికి రెండో వైపుగా ఉంది. ఇక 2019లో తీసుకుంటే యాంటీ ఇంకెంబెన్సీ ఓట్లు ఎంత చీలితే అంత లాభమని టీడీపీ అధినాయకత్వం భావించింది. జనసేన కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకుని వేరేగా బరిలోకి దిగింది. బీజేపీ ఒంటరిగా పోటీ చేసింది. వైసీపీ తానుగా సింగిల్ గా బరిలోకి దిగింది. న్యాయంగా చూస్తే ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు దారుణంగా చీలి టీడీపీ మళ్ళీ అధికారంలోకి రావాలి. కానీ వైసీపీ ఇక్కడ గెలిచింది. దానికి కారణం జగన్ ఫ్రెష్ లుక్ తో కనిపించారు. ఆయనను సీఎం గా చూడాలన్న బలమైన ఆకాంక్ష ముందు ఈ ఎత్తులేవీ పనిచేయలేదు. దాంతో 151 సీట్లతో జగన్ అధికారంలోకి వచ్చారు అని చెప్పాల్సి ఉంది. ఇక ఇంకో వైపు చూస్తే కనుక టీడీపీని పక్కన పెట్టాలని జనాలు అనుకున్నారు. అందుకే 23 సీట్లతో సరిపెట్టారు. ఈ రెండు పార్టీల మధ్య పోరులో జనసేనకు పెద్దగా పట్టించుకోలేదు. అందుకే పవన్ కి రెండు సీట్లలోనూ పరాజయం తప్పింది కాదు. ఇక్కడ చూస్తే జనాల ఆకాంక్షల ముందు ఏ రకమైన స్ట్రాటజీస్ పని చేయలేదు అన్నది అర్థమవుతుంది. కట్ చేస్తే 2024 ఎన్నికలు. ఈ ఎన్నికల్లో పవన్ ఒక కీలకమైన ఫ్యాక్టర్ గా ఉన్నారు అన్నది చెప్పుకోవాలి. ఒకసారి బాబు మరోసారి జగన్ ని చూసిన వారికి ఈసారి బాబుతో కలసి కూటమి కట్టిన పవన్ కి రాజకీయ సిరి అందించాలని అనుకున్నారు. అలా పవన్ కి అధికార వాటా దక్కితే చూడాలని అనుకున్నారు. దాంతో జనం మళ్ళీ ఏకపక్ష తీర్పుని ఇచ్చారు. ఈ దెబ్బకు 11 సీట్లకు వైసీపీ కుదేల్ కాగా 164 సీట్లతో టీడీపీ కూటమి విజయఢంకా మోగించింది. ఇపుడు 2029 ఎన్నికల గురించి ముందుగానే ఒక విశ్లేషణ చేసుకుంటే ఎన్డీయే కూటమి కలసికట్టుగా అప్పుడు పోటీ చేస్తే ఈ విజయం దక్కుతుందా అంటే అంటే ఆనాటికి అనేక సమీకరణలు మారవచ్చు అని అంటున్నారు కేంద్రంలో నాలుగవ సారి బీజేపీకి అధికారం అంటే యాంటీ ఇంకెంబెన్సీ భారీగా ఉండవచ్చు. అలాగే ఏపీలో అయిదేళ్ళ కూటమి పాలన యాంటీ ఇంకెంబెన్సీ కి దారి తీయవచ్చు. ఉప ముఖ్యమంత్రిగా పవన్ అధికారం అనుభవించారు కనుక ఆయన ఫ్రెష్ లుక్ కాకపోవచ్చు. చంద్రబాబుని ఓడిస్తూ క్షమిస్తూ వస్తున్న తీరులోనే జగన్ ని జనాలు క్షమించి మరో చాన్స్ ఇవ్వవచ్చు. అలా జగన్ ని అయిదేళ్ళు దూరంగా పెట్టాం కాబట్టి ఆయన మారిన మనిషి అని భావిస్తే కనుక 2029లో ఏకపక్ష తీర్పు వైసీపీకి అనుకూలంగానూ రావచ్చు. అపుడు ఎన్డీయే కూటమి కట్టినా చిత్తు కావచ్చు. జనసేనకు పవన్ కి రాజకీయ చోదక శక్తిగా ఉన్న బలమైన సామాజిక వర్గం ఆలోచనలు మారనూ వచ్చు. ఇలా ఎన్నో జరగవచ్చు. ఇవన్నీ జనాల చేతిలో ఉన్న విషయాలు. పొత్తులు కడితే గెలుస్తామన్న కచ్చితమైన మేథమెటిక్స్ ఎపుడూ పారదు. యూపీలో యోగీ ఆదిత్యనాథ్ ని ఓడించాలనుకుని కాంగ్రెస్ ఎస్పీ వంటి పార్టీలు జట్టు కట్టినా ఫెయిల్ అయి యోగీ గెలిచారు అన్నది గుర్తు చేసుకోవాలి. ప్రజలలో బలమైన ఆకాంక్షలే ఎపుడూ ఫలితాలను నిర్ణయిస్తాయి తప్ప పొత్తులు కావు. మరి అసెంబ్లీలో పవన్ ఎన్డీయే పొత్తు పదిహేనేళ్ళు ఉంటుంది వైసీపీకి నో చాన్స్ అన్న ప్రకటనలు చూస్తే కనుక అది అలా జరుగుతుందా అంటే రాజకీయాల్లో రెండూ రెండూ నాలుగు ఎపుడూ కాదు అన్నది కూడా ఉంటుంది.

## తాతయ్య హితవు



మాట మంచిదైతే
ఊరంతా బంధువులు
అహం ఎక్కువైతే
అడుగడుగునా ఇడుములు
వ్యతిరేక భావనలు
ప్రగతికవి అడ్డంకులు
ఆదిలోన త్రుంచితే
ఎన్నెన్నో లాభములు
శ్రేష్టమైన తలపులు
చేకూర్చును శుభములు
బాగుపడును బ్రతుకులు
వర్ధిల్లును గృహములు
శుద్ధమైన చూపులు
ఒనగూర్చును మేలులు
బాగుంటే నడతలు
తెచ్చును పేరుప్రతిష్ఠలు
తెచ్చిపెట్టును ఘనతలు

–గద్వాల సోమన్న,ఎమ్మిగనూరు

# మహా శివరాత్రి సందర్భంగా నూకల మురళి ఫ్రెండ్స్ గ్రూపు ఆధ్వర్యంలో భక్తులకు 8 రకాలు ప్రసాదాలు పంపిణీ

- 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లి ఇయర్ పూర్తి చేసుకొన్న నూకల మురళి ఫ్రెండ్స్ గ్రూపు సేవలు
- 25 ఏళ్ళుగా భక్తులకు సేవలు అందించడం అభినందనీయం
- 37 వ,డివిజన్ కార్పొరేటర్ మండేపూడి చటర్జీ



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహాశివరాత్రి సంవత్సరాలుగా ప్రతి ఏడాది నూకల మురళి ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. భక్తుల సేవలో వారు సిల్వర్ జూబ్లీ ఇయర్ - 25 వ సంవత్సరాలుగా భక్తులకు ప్రసాద పంపిణీ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం కెనాల్ రోడ్లు వినాయకుడి గుడి దగ్గర 10 వేల మంది భక్తులకు చక్కెరపొంగళి,పులిహోర, దద్దోజనం, కదంభం, స్వీట్లు,తదితరాల 8 రకాలు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 37 వ డివిజన్ కార్పొరేటర్ మండేపూడి చటర్జీ, కమిటీ సభ్యులు ప్రసాద పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మండేపూడి చటర్జీ మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా మహాశివరాత్రి రోజున భక్తులకు సేవలు అందించడం అభినందనీయమన్నారు.బుధవారం సుమారు పదివేల మందికి ప్రసాద పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంకి సహకరించిన దాతలు అందరికీ నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు. తెలిపారు. ఈ కార్యక్రమంలోనూకల మురళి ఫ్రెండ్స్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మాజీ కార్పొరేటర్ నూకల నాగేశ్వరరావు,పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, వక్కలగడ్డ అమర్,వందనపు శ్రీనివాసరావు, మాడుగుల వరప్రసాద్,బయన కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ పశ్చిమ వైసీపీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా బోయళ్ల రాజేష్ నియామకం

**రాజేష్ కి అభినందనలు తెలిపిన పశ్చిమ వైసీపీ నాయకులు**




**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇటీవల విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పార్టీ అనుబంధ విభాగాల కొత్త అధ్యక్షులుగా నియమితులైన వారిని మాజీ మంత్రి, పిఏసి మెంబర్ నియోజకవర్గం ఇన్చార్జి వెలంపల్లి శ్రీనివాసరావు కార్యాలయంలో అనుబంధ విభాగాల కొత్త అధ్యక్షులను ఘనంగా సన్మానించారు.ఆ క్రమంలో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా నియమితులైన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయళ్ళ రాజేష్ ను 47 వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో డివిజన్ అధ్యక్షులు,సింహాచల ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు కూరాకుల నాగ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దేరంగుల రమణ, ఎస్సీ నాయకులు కమలాకర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జై భీమ్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు రాజేష్ ని అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకానికి నా శక్తి మేర.. పార్టీ,యూనియన్ అభివృద్ధికి ,రాబోయే రోజుల్లో పార్టీ విజయం కోసం నా వంతు కృషి చేస్తానన్నారు ఈ సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వైయస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా నియమించినందుకు వైసీపీ అధినేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మాజీమంత్రి,విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ వెలంపల్లి.శ్రీనివాసరావు కి అనునిత్యం తనకు అండగా ఉంటున్న తన సోదరుడు సింహాచల దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు, 47 వ డివిజన్ అధ్యక్షులు కూరాకుల నాగ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్సీ మహిళా నాయకురాలు నన్నం దుర్గా, ట్రేడ్ యూనియన్ సిటీ కార్యదర్శి సోమిశెట్టి వెంకటేష్, మైనార్టీ నాయకుడు షేక్ రషీద్, రెడపంగు క్రాంతి కుమార్, పొట్నూరి శివ, మహేష్ ఎం బాబురావు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ ఉమ్మడి చంటి పేరుకే చంటి చేసేది"" పెద్ద"" సేవా కార్యక్రమాలు

- మనవసేవే మాధవ సేవ అయన నైజం
- అనాథ మృతదేహాలకు అంతిమ యాత్ర అనుచరుడాయన







**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 52 వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి చంటి పేరుకే చంటి గాని అయన నిరంతరం చేసే సామాజిక సేవా కార్యక్రమాలు పెద్దవే అని చెప్పాల్సిందే . అనాథ మృతదేహాలకు అంతిమ యాత్ర అంత్యక్రియల అనుచరుడాయన.మహాశివరాత్రి పండుగ రోజున స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో ఘనమైన విషయమని, దానితోపాటు నిరాశ్రయులను బాధితులను ఆదుకోవడం కూడా దైవ కార్యంగానే భావించాలని 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి చంటి స్పష్టం చేశారు. మానవులకు సేవ చేయడం మాధవునికి సేవ చేయడమే అవుతుందని పేర్కొన్నారు. నిరాశ్రయులను బాధల్లో ఉన్నవారిని ఆదుకోవడమే ప్రధాన లక్ష్యంగా కార్పొరేటర్ ఉమ్మడి చంటి పనిచేస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. మహాశివరాత్రి పర్వదినం రోజున కూడా రమణయ్య కూల్ డ్రింక్ షాప్ ప్రాంతంలో వైజాగ్ కు చెందిన శివయ్య అనే అనారోగ్యంతో బాధపడుతున్న, నిరాశ్రయుని గుర్తించి అతనిని ప్రభుత్వ వైద్యశాలకు పంపించి వైద్య సేవలను అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనారోగ్యంతో ఉన్న అతనిని వైద్యం చేయించి, ఆరోగ్యం కుదుటపడిన తర్వాత నిర్మల హృదయ భవన్ కు అప్పగిస్తామని ఉమ్మడి చంటి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవ సేవతో పాటు మానవ సేవ కూడా చేయడం ఎంతో పుణ్యప్రదం అన్నారు. మహాశివరాత్రి రోజున స్వామి వారిని దర్శించుకోవడం ద్వారా ఎంత పుణ్యం వస్తుందో, నిరాశ్రయులను, బాధలలో ఉన్న వారిని ఆదుకోవడం ద్వారా అంతే పుణ్యం వస్తుంది అన్నారు.ఇలాంటి సేవలు ఆయనకు దైనందిన కార్యక్రమంలో భాగంగా మారిందని చెప్పాలి. అందుకే ఆయన కార్పొరేటర్ గా ఇప్పటి వరకు ఓటమి ఎరుగడని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మహా శివరాత్రిని పురస్కరించుకుని శివయ్యకు మల్లాది విష్ణు ప్రత్యేక పూజలు





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పరమశివునికి ప్రీతిపాత్రమైన మహా శివరాత్రిని పురస్కరించుకుని బుధవారం శివాలయాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ముత్యాలంపాడు షిరిడీ సాయిబాబా మందిరం భక్తజన సంద్రమైంది. తెల్లవారు జామునుంచే పెద్ద సంఖ్యలో భక్తులు శివయ్యను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మహాశివుడిని ప్రసన్నం చేసుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానంలో నిర్వహించిన సర్వదేవతా హెూమాలు, పూర్ణాహుతిలో వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైసీపీ నేత పూనూరు గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు. తొలుత సాయిబాబా దర్శనం చేసుకున్నారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శివలింగానికి రుద్రాభిషేకం నిర్వహించారు. మహా శివరాత్రిని పురస్కరించుకుని స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని మల్లాది విష్ణు అన్నారు. సృష్టి లయకారుడు, ఓంకార స్వరూపుడైన శంకరుని భక్తి ప్రపత్తులతో ధ్యానిస్తే కష్టాలన్నీ తొలగిపోయి.. సకల శుభాలు కలుగుతాయన్నారు. ఆ ముక్కంటి కరుణా కటాక్షాలు నియోజకవర్గ ప్రజలపైన, వైఎస్ జగన్మోహన్ రెడ్డిపైన ఎల్లవేళలా ఉండాలని కాంక్షించారు. తదనంతరం వేదపండితులు ఆశీర్వచనాలు పలికి పరమశివుని తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట పట్టాభిరామ్, చల్లా సుధాకర్, వెన్నం రత్నారావు, ప్రేమ్, కోలంటి రవి, మాతా మహేష్, తదితరులు ఉన్నారు.

# శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక అభిషేకాలు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహాశివరాత్రి సందర్భముగా బుధవారం రామలింగేశ్వర స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో రామలింగేశ్వర స్వామి వారికి బహుళ చతుర్దశి నాడు పంచామృత అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర శాస్త్రి, సహా అర్చకులు నాగ వెంకట పవన్ కుమార్ లు తెలిపారు. బుధవారము 5:00 గంటల నుంచి 12:00 గంటల వరకు స్వామివారికి 11 ద్రవ్యములతో పంచామృతాలు వివిధ రకాల పండ్ల రసాలతో విభూది వంటి వాటితో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుళ చతుర్దశినాడు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు, స్వామి వారికి అభిషేకం చేయడం వల్ల ఆయు ఆరోగ్యాలు రాష్ట్ర సుభిక్షత ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమం ఆలయ కమిటీ వారితో నిర్వహించబడ్డాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు స్వామివారి కృపాకటాక్షాలు తీర్థప్రసాదాలను స్వీకరించారు.వేలాదిమంది మహా దేవుని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# శివుని అనుగ్రహంతోనే రాష్ట్రాభివృద్ధి సాకారం



**మచిలిపట్నం ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ దుర్గా ఘాట్ వద్ద కృష్ణా నదిలో మహాశివరాత్రి పుణ్యస్నానం చేసి, పితృదేవతలకు తర్పణాలు పిండప్రదానం గావించారు. అనంతరం ముత్యాలంపాడులోని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అభిషేకార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి మహాశివుని ఆశీస్సులు అందించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ పర్వదినాన ఉదయాన్నే లేచి నదీ తీరప్రాంతాలలో స్నానాలు చేసి పితృదేవతలకు తర్పణ పిండ ప్రదానాలు చేస్తారని, లింగోద్భవ కాలం వరకు ఉపవాస దీక్ష చేసి పరమశివుని భక్తితో కొలుస్తారని తెలిపారు. ఆ యొక్క పరమశివుని అనుగ్రహం రాష్ట్ర ప్రజలందరిపైన ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి భగవంతుడు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు వాటపల్లి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# శివ నామస్మరణతో మార్మోగిన పవిత్ర సంగమం

**పవిత్ర సంగమానికి పోటెత్తిన భక్తులు**





**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 26(వార్తా ప్రభ ప్రతినిధి):**-మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంగమానికి భక్తులు పోటేత్తారు. తెల్లవారుజాము నుండే పవిత్ర సంగమానికి పుణ్య స్నానాలు ఆచరించడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. పుణ్య స్థానాలు చేసి తమ పితృదేవతలకు పిండ ప్రధానం చేశారు. శివరాత్రి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ఎమ్మెల్యే వసంత సూచనతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి ఏర్పాటు చేశారు మున్సిపల్, రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు. పలు స్వచ్ఛంద సేవల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం, మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు.

# పట్టభద్రుల ఎన్నికలో విజయం అంత ఈజీ నా?

## అభ్యర్థులలో జయ అపజయాలు ఎవరివి?
## ఉత్కంఠభరితమైన పోటీ వీరిద్దరి మధ్యనే?




**మచిలిపట్నం ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శాసనమండలి కృష్ణ –గుంటూరు నియోజకవర్గం పట్టభద్రుల విజయం ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి, తెలుగుదేశం పార్టీకు అంత సులువు కాదు అని తెలుస్తోంది. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం శాసనమండలి కృష్ణ- గుంటూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా, తెలుగుదేశం పార్టీకి చెందిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను అభ్యర్థిగా బరిలో దింపింది. పిడిఎఫ్ అభ్యర్థిగా లక్ష్మణరావు ఇప్పటికే రెండుసార్లు కృష్ణ- గుంటూరు నియోజకవర్గం పట్టభద్రుల ఎన్నికల్లో గెలుపొందారు. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్నారు. మూడోసారి కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎన్నిక లో తలపడనున్నారు. ప్రతిపక్షం పార్టీ వైఎస్ఆర్సిపి ఈ ఎన్నికలకు దూరంగా ఉంది అయితే శాసనమండలి ఎన్నికలకు పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు ఇటీవల వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలవడం ఆయన తన మద్దతు తెలిపి లక్ష్మణరావు ను బలపరిచారు. వైయస్సార్సీపి పార్టీ అభిమానులు, పట్టభద్రులు పిడిఎఫ్ కె ఎస్ లక్ష్మణ్ రావు కు ఎన్నికల ప్రచారంలో పాల్గొని విజయానికి సహకరిస్తున్నారు. కూటమి ప్రభుత్వముకు చెందిన కొంతమంది నాయకులు పట్టభద్రుల ఎన్నికలలో ఎన్డీఏ పార్టీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఎన్నికలలో విజయం సులభమేనని భావిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం ఎమ్మెల్సీ పట్టభద్రులు ఎన్నికలలో అధికార పార్టీకి పట్టం కడతారు అనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే వైఎస్ఆర్సిపి పార్టీ 2019–24 అధికారంలో ఉన్న సమయంలో రాయలసీమ ప్రాంతంలో పట్టభద్రుల ఎన్నికలలో ఘోరంగా ఓటమిపాలైంది. అప్పుడు ప్రతిపక్ష పార్టీ ఐన తెలుగుదేశం పార్టీ మూడు స్థానాలను విజయం సాధించి అధికారం చేపట్టిన విషయం గుర్తుపెట్టుకోవాల్సి ఉంది. అప్పుడు అధికారం లో వైయస్సార్సీపి పార్టీ కు ఉన్నప్పటికీ ప్రతిపక్ష పార్టీ అయినా తెలుగుదేశం విజయం సాధించటం జరిగింది. ఈ ఉదాహరణ ఎన్డీఏ కూటమి నాయకులు గుర్తుపెట్టుకొని పట్టభద్రుల ఎన్నికలలో ఎన్డీఏ పార్టీ విజయం అంత ఆషామాషి విషయం కాదు అని అర్థం చేసుకోవాలి. అప్పటి అధికార పార్టీ వైఎస్ఆర్సిపి పట్టభద్రుల ఎన్నికల్లో మంత్రులు సైతం ప్రచారానికి దిగి ఎంత కష్టపడినా ఫలితం లేకుండా పోయింది. 2025 కృష్ణ- గుంటూరు నియోజవర్గ పట్టభద్రుల ఎన్నికలలో విజయం ఎవరు సాధిస్తారు ఊహించడం కష్టమే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీకి చెందిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గుంటూరు జిల్లాకు మాత్రమే సుపరిచితుడు కావడం, గుంటూరు జిల్లా లో కొంతవరకు పట్టున్న అభ్యర్థి. అయితే కృష్ణా జిల్లా పట్టభద్రులకు కు ఇతని గురించి పూర్తిగా తెలియదు. ఎన్నికల బరిలో ఉన్న పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు ఇప్పటికే కృష్ణ- గుంటూరు జిల్లాలలో రెండుసార్లు విజయం సాధించి, ప్రస్తుతం సెట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్నారు. ఇరు పార్టీ అభ్యర్థులు ఒకరిపై ఒకరు అవినీతిపరులంటూ ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ విషయమై సోషల్ మీడియాలో పిడిఎఫ్ కె ఎస్ లక్ష్మణరావుకు వ్యతిరేకంగా వస్తున్న కథనాలపై ఇప్పటికే కోర్టును ఆశ్రయించారు. అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 8 మాసాల పరిపాలనలో నిరుద్యోగ పట్టభద్రులకు ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చాల్సి ఉంది. ప్రతి సంవత్సరం జాబు క్యాలెండర్ విడుదల చేస్తానని ఎన్నికల సమయం లో హామీ ఇచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయకపోవడం నిరుద్యోగులు ప్రభుత్వంపై కొంతమేరకు అసంతృప్తిగా ఉన్నారనీ తెలుస్తోంది. అలానే గ్రూప్–2 మెయిన్ పరీక్షలు వాయిదా వేయాలని నిరుద్యోగులు ప్రభుత్వానికి విన్నవించుకున్నా, ఏపీపీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలని ప్రభుత్వం లేఖ రాసినా ,పట్టుబడి ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్ పరీక్షలు నిర్వహించడం తో నిరుద్యోగులు పూర్తిస్థాయిలో అసంతృప్తిగా ఉన్నారనిపిస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ఎన్డిఏ కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు హామీ ఇచ్చింది. అయితే ఇచ్చిన హామీని నెరవేర్చే భాగంలో ప్రభుత్వం 16 వేల డీఎస్సీ టీచర్ పోస్టులను నోటిఫికేషన్ ఇచ్చింది. టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ను కూడా నిర్వహించింది. టెట్లో ఉత్తీర్ణులైన నిరుద్యోగులు ఇప్పటివరకు డీఎస్సీ పరీక్షను నిర్వహించడం లేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు ఆంధ్ర రాష్ట్రంలో 40 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే 16,000 కు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి మెగా డీఎస్సీ అనడంతో నిరుద్యోగులలో చిగురించిన ఆశలకు అడ్డుకట్ట వేసినట్టు అయింది. ఇక ఉద్యోగుల దగ్గరకు వస్తే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉద్యోగస్తులను పట్టించుకోవడంలేదని అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. తమకు రావాల్సిన బకాయిలను ఇంకా విడుదల చేయకపోవడం, నూతన వేతన కమిషన్ను ఏర్పాటు చేయకపోవడం పట్టభద్రుల ఎన్నికలలో ఓటు వినియోగించుకొని తమ హక్కులు నెరవేర్చుకోవడానికి వేదికగా కనిపిస్తోంది. ఇవి శాసనమండలి కృష్ణ- గుంటూరు పట్టభద్రుల ఎన్నికలలో అధికార ఎన్డీఏ కూటమికి ప్రతికూల అంశాలుగా కనిపిస్తున్నాయి. పిడిఎఫ్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ్ రావు విజయానికి సానుకూల అంశాలుగా కనిపిస్తున్నాయి. కాగా ఎన్నికల కోడ్ రాకముందు నుండే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తను ఎమ్మెల్సీ గా పోటీ చేయడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు. అందుకు కారణం గతం లో తెనాలి అసెంబ్లీ నియోజవర్గం నుండి తెలుగు దేశం అభ్యర్థిగా గెలుపొంది మంత్రిగా కొనసాగాడు. 2024 ఎన్నికలలో కూటమి అభ్యర్థి గా నాదెండ్ల మనోహర్ కు అసెంబ్లీ సీటు కేటాయించడంతో అప్పటినుండి తెలుగుదేశం పార్టీ నాయకుల అండదండలతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఎమ్మెల్సీగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. చిట్ట చివరికి కూటమి ప్రభుత్వం ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేసింది. కూటమి ప్రభుత్వం ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేసినప్పటి నుంచి కృష్ణ – గుంటూరు నియోజకవర్గం లో భారీగా డబ్బులు ఖర్చు చేశారు. దీనితో వ్యతిరేక వర్గం కు చెందిన కొంతమంది ఆలపాటి రాజేంద్రప్రసాద్ పై అనేక విమర్శలు చేస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియాలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ అవినీతికు పాల్పడ్డాడు అంటూ వాట్సప్ వేదికగా ప్రచారం చేస్తున్నారు.అలానే కేఎస్ లక్ష్మణ్ రావు పై అనేక విమర్శలు ఉన్నప్పటికీ పట్టభద్రులు, ఉద్యోగస్తుల నుండి ఎన్నికల విజయంపై కొంచెం సానుకూల సాంకేతాలు వినిపిస్తున్నాయని తెలుస్తోంది. అలానే నిరుద్యోగ యువతలో జాబ్ క్యాలెండర్ పై, ఉద్యోగ నియమకలపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం క్లారిటీ ఇస్తే ఈ ఎన్నికలు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు సానుకూలం అనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా శాసనమండలి కృష్ణ- గుంటూరు పట్టభద్రుల ఎన్నికల పోటీ ప్రధానంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్, కె ఎస్ లక్ష్మణరావు మధ్యనే ఉంది. వీరిద్దరిలో విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం

**ఇబ్రహీంపట్నంలో మొత్తం 4495 మంది ఓటర్లు**
**పోలింగ్ కేంద్రం జాకీర్ హుస్సేన్ డిగ్రీ కళాశాలలో ఎనిమిది బూత్లు**
**పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ సమాచార హెల్ప్ డెస్క్**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 (వార్తా ప్రభ ప్రతినిధి) :–** ఉమ్మడి కృష్ణా – గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సహాయ ఎన్నికల అధికారులు వై. వెంకటేశ్వర్లు, బి. రమ్య కీర్తన తెలిపారు. ఈ నెల 27న జరిగే పోలింగ్ కు కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం మండలానికి కలిపి ఇబ్రహీంపట్నం జాకీర్ హుస్సేన్ డిగ్రీ కళాశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. పీఎస్ నెంబర్ 43 నుంచి 50 వరకు ఎనిమిది బూత్లు, ఒక్కొక్క బూత్ వద్ద రెండు వెబ్ కెమెరాలు ఏర్పాటు చేశారు. బూత్ నెంబర్ 43లో 543 ఓట్లు, 44లో 604 ఓట్లు, 45లో 971, 465 520 2, 4755474, 4855 477 2, 4955 425 , 50లో 490 ఓట్లు ఉన్నాయి. ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి మున్సిపాలిటీ కలిపి మొత్తం 4495 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఓటర్లకు తాగునీరు, అత్యవసరమైన మందులు అందుబాటులో ఉంచుతామన్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించనున్నట్లు సీఐ ఎ.చంద్రశేఖర్ తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు సిద్ధం



**కోడూరు, ఫిబ్రవరి 26 (వార్తా ప్రభ) :**ఎమ్మెల్సీ ఎన్నికలకు కోడూరు మండలంలో పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేసినట్లు తహసీల్దార్ శ్రీను నాయక్ తెలిపారు. బుధవారం కోడూరు ఇండోర్ స్టేడియం వెనుక, ఉర్దూ స్కూల్, శ్రీ శక్తి భవన్ వద్ద పోలింగ్ కేంద్రాలను కోడూరు ఎస్ ఐ చాణిక్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటికే రౌడీషీటర్లు బైండోవర్ చేసామనిఎన్నికల ప్రవర్తన నియమాలను ఎవరైనా ధిక్కరిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై తెలిపారు.

## బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వెళ్లే రహదారి ట్రాఫిక్ జామ్

**బెల్లంపల్లి ఫిబ్రవరి 26 (వార్తా ప్రభ)** మహాశివరాత్రి పర్వదినంన వాహనాల రాకపోకలకు అంతరాయం,సుమారు రెండు గంటల పాటు నిలిచిపోయిన వాహనాలు భక్తుల ఇబ్బందులు బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వెళ్లే దారి సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్ ఇబ్బందులు. ఇటీవల కన్నాల నుండి బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వరకు నూతనంగా రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు, రోడ్డు పక్కన మట్టి పోయడం మర్చిపోయిన కాంట్రాక్టర్ దీంతో రోడ్డు వెడల్పు తక్కువగా ఉండడంతో రెండు పెద్ద వాహనాలు వెళ్ళడానికి ఇబ్బంది పడ్డారు.రోడ్డుకు ఇరు వైపులా మట్టి పోయకపోవడం వాహనాలు రోడ్డు దిగలేని పరిస్థితి తలెత్తింది. దీంతో బెల్లంపల్లి నుంచి బుగ్గ, బుగ్గ నుంచి బెల్లంపల్లి వైపు వెళ్లే వాహనాలు సుమారు 2కిలోమీటర్ల మేర వాహనాలు కిక్కిరిసి ట్రాఫిక్ సమస్యకు తలెత్తింది,

# ఇక దోమలపై ప్రత్యక్ష యుద్ధమే.....
## ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన ఆయుధాల ప్రయోగం

● దోమల నివారణకు ప్రత్యేక డ్రోన్లు ● విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర పాలక సంస్థ ఇకనుండి దోమలపై ప్రత్యేక యుద్ధమే ప్రకటించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపుగా అడుగులు వేస్తున్నారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో ప్రజలు దోమల వల్ల అనారోగ్యం పాలవకుండా ఉండేందుకు, విస్తృతంగా యుద్ధ ప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టడానికి 17 లక్షల రూపాయిల వ్యాయంతో రెండు మలేరియా స్ప్రింగ్ డ్రోన్ లు కొనుగోలు చేసి, బుధవారం ఉదయం రామకృష్ణ పురం బుడిమేర కాలువలో నందు ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న దోమల సమస్యలను అరికట్టేందుకు, ప్రజలు దోమల కాటు వల్ల అనారోగ్య పారిన పడకుండా ఒక వైపు యాంటీ లార్వే మలేరియా ఆపరేషన్స్ చేస్తున్నప్పటికీ, వరదల తర్వాత ఇప్పుడు మీరు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నప్పటికీ, నిల్వ ఉన్న నీళ్లలో దోమలు ఉత్పత్తి చెందకుండా ఉండేందుకు విజయవాడ నగర పాలక సంస్థ రెండు డ్రోన్లను వాటి ద్వారా నిరంతరంగా ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే చేస్తూ దోమల ఉత్పత్తిని లేకుండా చూసి ఎందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బుడమేరు వరదల తర్వాత ఖాళీ స్థలాలలో బుడమేరు కాలువలో దోమల ఉత్పత్తి ఎక్కువైందని అందుకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇంకాను దోమల సమస్యలు ఉన్నందున, ప్రజలు దోమల కాటు వల్ల అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకు, నగరపాలక సంస్థ ఇప్పుడు స్వయంగా రెండు డ్రోన్లు కొనుగోలు చేయడం వల్ల యుద్ధ ప్రాతిపదికన దోమల సమస్యలు నివారించేందుకు స్ప్రే చేపడుతున్నారని తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు -కేశినేని వెంకయ్య

● ఎంపి కార్యాలయంలో వెంకయ్య వర్ధంతి కార్యక్రమం
● నివాళులర్పించిన విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ , టిడిపి నాయకులు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, విజయవాడలో తెలుగుదేశం పార్టీను బలోపేతం చేసేందుకు విజయవాడ నగర తెలుగుదేశం పార్టీ తొలి కన్వీనర్ గా కేశినేని వెంకయ్య పదవీ కాంక్ష లేకుండా కృషి చేశారని ఎంపి కేశినేని శివనాథ్ ఆయన సేవలను కొనియాడారు. బుధవారం కేశినేని వెంకయ్య వర్ధంతి కార్యక్రమం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో నిర్వహించారు. ఎంపి కేశినేని శివనాథ్ ముందుగా వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం టిడిపి నాయకులు వెంకయ్య నివాళులర్పించారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తన తాత వెంకయ్య విజయవాడ అర్బన్ తెలుగు దేశం పార్టీ ఫౌండర్ ప్రెసిడెంట్ గా పని చేశారని గుర్తు చేసుకున్నారు. టిడిపి అభివృద్ధి కి పనిచేయటంతో పాటు నందమూరి తారక రామారావు కి అండదండగా చేదోడు వాదోడుగా నిలిచాడన్నారు. అలాగే దళితులకు , పేద ప్రజలకు అండగా తెలుగుదేశం పార్టీ వుంటుందనే నమ్మకం కలిగించే ందుకు తన ఎమ్మెల్యే సీటు కూడా త్యాగం చేశాడన్నారు. వెంకయ్య ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా నడుచుకుంటూ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్, టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, టిడిపి సీనియర్ నాయకులు నరసింహచౌదరి, విజయవాడ అర్బన్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జి.వి.నరసింహారావు, విజయవాడ అర్బన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎమ్.డి ఇర్ఫాన్, టిడిపి నాయకులు యెర్నేని వేదవ్యాస్, అబీద్ హుస్సెన్, డాక్టర్ సంకె విశ్వనాథం, వేశపోగు జాన్ భాస్కరరావు లతోపాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తాళ్లూరు గిరినాయుడు దంపతులు..



**చేజర్ల ఫిబ్రవరి 26 (వార్తాప్రభ)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటితీర్థం గ్రామంలోని శ్రీ కామాక్షి దేవి సమేత కోటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన కిమ్స్ హాస్పిటల్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరు గిరినాయుడు శ్రీమతి తాళ్లూరు శివమాల గొల్లపల్లి 24 ఎల్ కాలువ అద్యక్షులు ఉడతా హజరతయ్య మరియు సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రి పై మహాశివరాత్రి ప్రత్యేక పూజలు




**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహా శివరాత్రి సందర్భంగా బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రీ మల్లేశ్వర స్వామి వారికి త్రికాల అభిషేకములు భక్తి శ్రద్దలతో జరిగాయి.ఉదయం 6 నుండి ఉదయం 9 వరకు,ఉదయం 10 నుండి మద్యాహ్నం 01 వరకు,తిరిగి మధ్యాహ్నం 2 నుండి మల్లేశ్వరునికి ప్రత్యేక అభిషేకములు నిర్వహించారు.మహా శివ రాత్రి పురస్కరించుకొని శ్రీ దుర్గా మల్లేశ్వరుల ఆలయాలు పుష్ప అలంకరణ తో విరాజిల్లాయి.తెల్లవారు జాము నుండి పవిత్రకృష్ణా నదిలో భక్తులు పుణ్య స్నాన్నాలాచరించి, అనంతరం మల్లేశ్వరుని దర్శనం కోసం బారులు తీరారు. భక్తులకు స్వామి వారి సత్వర దర్శనం, త్రాగు నీరు, ఉచిత ప్రసాదం, అన్న ప్రసాదములు సకాలంలో అందేలా అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. దుర్గాఘాట్, మల్లేశ్వర ఆలయం, అమ్మవారి ప్రధాన ఆలయం ప్రాంతాలలో సిబ్బంది కి ప్రత్యేక విధులు కేటాయించారు.మైక్ ప్రచారం ద్వారా ఎప్పటికప్పుడు భక్తులకు తగు సూచనలు చేసి, రద్దీ నియంత్రణ చేయడమైనది.ఆలయ కార్య నిర్వహణాధికారి కె. రామచంద్ర మోహన్ అధికారులు, సిబ్బంది కి తగు సూచనలు చేసి, భక్తులకు ఏ ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నారు.

## శ్రీ దుర్గామల్లేశ్వరులకు మంగళగిరి చేనేత పట్టు వస్త్రాల సమర్పణ




**విజయవాడ పశ్చిమఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వరులకు మంగళగిరి శ్రీ శివభక్త మార్కండేయ వంశీకులు బుధవారం ఉదయం చేనేత పట్టు వస్త్రాలను సమర్పించారు. మంగళగిరిలో భక్త మార్కండేయ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేనేత మగ్గాలపై భక్తిశ్రద్ధలతో ఈ వస్త్రాలను ప్రత్యేకంగా తయారు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగే శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి శివభక్త మార్కండేయ వంశీకులు చేనేత పట్టు వస్త్రాలు సమర్పించటం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంవత్సరం ప్రధాన కైంకర్య పరులుగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ %డ% ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుత్తికొండ ధనుంజయ రావు చేనేత వస్త్ర నివేదన చేశారు. చేనేత పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ, గాజులు, విభూది, ఫల పుష్పాలతో ఇంద్రకీలాద్రికి విచ్చేసిన వీరిని ప్రధాన రాజ గోపురం వద్ద దేవస్థానం ఉప కార్యనిర్వహణ అధికారి ఎం. రత్న రాజు, సహాయ కార్యనిర్వహణ అధికారి జె. శ్రీనివాసం తదితరులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి చేనేత పట్టు వస్త్రాలను సమర్పించారు. తదుపరి మల్లేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు నిర్వహించి స్వామివారికి వస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మంగళగిరి చేనేత ప్రముఖులు దామర్ల వెంకట నరసింహం, గంజి చిరంజీవి,అందే నాగ ప్రసాద్, చిల్లపల్లి మోహన్ రావు, దామర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్విమ్స్ 32వ వార్షిక దినోత్సవ వేడుకలు



**తిరుపతి :ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్విమ్స్ 32వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా స్విమ్స్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మహతి ఆడిటోరియం నందు స్విమ్స్ 32వ వార్షిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్. వి. కుమార్ , డాక్టర్. అరుణ, డీన్ డాక్టర్. అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డా? అపర్ణ ఆర్ బిట్లా, మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్, పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఉషా కళావత్ , కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్. వనజాక్షమ్మ, దంత వైద్య విభాగాదిపతి డాక్టర్. మధుబాబు, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ప్రిన్సిపల్ డాక్టర్. మాధవి, కాలేజ్ అఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ డాక్టర్. సుధారాణి, బయో టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్. పి వి జి కే శర్మ, గార్లు సంయుక్తంగా జ్యోతినీ వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్. వి. కుమార్ గారు మాట్లాడుతూ... రాయలసీమకే తలమానికంగా




లక్షలాది మంది ప్రాణాలను కాపాడుతూ మెరుగైన వైద్యం అందిస్తున్న స్విమ్స్ 32వ వార్షిక దినోత్సవం సందర్భంగా వైద్యులకు, అధ్యాపకులకు, విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకే రోజు 3 రకాల కీలకమైన ట్రాన్స్ ప్లాంటేషన్లు చేయడం దేశంలో ఎక్కడ జరగలేదని ఈ ఘనత స్విమ్స్ కే దక్కిందన్నారు. ఎక్కువ డబ్బు ఆర్జించే నైపుణ్యం, శక్తి వున్నప్పటికి శ్రీ వారి సంస్థలో పనిచేసి ప్రజల సేవలో తరించాలన్న గొప్ప ఆలోచనతో స్విమ్స్ వైద్యులు పనిచేస్తున్నారన్నారు. వారి స్పూర్తితో వైద్య విద్యార్థులు డబ్బు ప్రధానం కాకుండా పేదలకు సేవలందించేందుకు తమ భవిష్యత్తును అంకితం చేయాలని పిలుపునిచ్చారు. అద్భుతమైన వైద్యులు ఇక్కడ వున్నారని తెలిపారు. స్విమ్స్ నందు త్వరలో అప్తామాలాజి, డెంటల్, ఇ. యన్. టి విభాగాల పి. జి కోర్స్ లు అందుబాటులో వస్తాయని తెలియజేసారు. స్విమ్స్ రిజిస్ట్రార్ డా॥ అపర్ణ ఆర్ బిట్లా స్విమ్స్ యూనివర్శిటి వార్షిక నివేదిక-2024 ను సమర్పించారు. ఆకాంక్ష 2025 సి.డి. వార్షిక నివేదిక సి.డి.లను స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి గారు ఆవిష్కరించారు. వైద్య విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 7 మంది వైద్యులకు గోల్డ్ మెడల్ బహుమతి ప్రధానం చేయడం జరిగింది ఒక ఎంబిబిఎస్ విద్యార్థినికి 1 గోల్డ్ మెడల్ మరియు స్టాఫ్ నర్సు కు 1.గోల్డ్ మెడల్ బహుమతి ప్రధానం చేయడం జరిగింది. మొత్తం 09 మందికి గోల్డ్ మెడల్ ఇవ్వడం జరిగింది. 35 మంది వైద్యులకు సర్టిఫికెట్లు బహుమతిగా ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగధిపతులు, వైద్యులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం

*-మంగళగిరి ప్రజలకు అత్యుత్తమ వైద్యం అందించేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలి*

*-ఆసుపత్రి భవన నమూనాపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష*



**తాడేపల్లి:ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మంగళగిరి చినకాకాని వద్ద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రిని దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఆసుపత్రి భవన నమూనాపై అధికారులతో బుధవారం మంత్రి సమీక్షించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవన నమూనాను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి అని, అత్యాధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దాలన్నారు. వంద పడకల విభాగంలో దేశానికి రోల్ మోడల్ గా ఆసుపత్రి నిలవాలని, ప్రశాంత వాతావరణంలో వైద్యులు పనిచేసేలా ఉండాలన్నారు. రోగులకు అత్యుత్తమ వైద్యం అందించేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలని,ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేందుకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. డాక్టర్లు, పేషంట్లు, విజిటర్స్ కోణంలో జోన్లు రూపొందించాలని అధికారులకు సూచించారు. పేరెన్నికగన్న ఆసుపత్రుల భవన నమూనాలను పరిశీలించి అందకనుగుణంగా మార్పులు, చేర్పులు చేయాలన్నారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు. పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాను రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎంఎస్ఐడీసీ(ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) సీఈ జి.సుధాకర్ రెడ్డి, ఎస్ఈ వి.చిట్టిబాబు, ఈఈ సీవీ రమణ, భార్గవ్ గ్రూప్ చీఫ్ ఆర్కిటెక్చర్ శ్రీమతి నిఖిల, ఏపీఎంఎస్ఐడీసీ డీఈఈ ఎమ్. హనుమంతరావు నాయక్, ఏఈ జి.గోపీచంద్, ఏఈ కె.శివ సత్యనారాయణ, భార్గవ్ గ్రూప్ డీజీఎమ్ ఏ.శ్యామ్ కిషోర్, సీనియర్ ఇంజనీర్ డి.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలి

**● ఆలయ అభివృద్ధికి కేసిఆర్ హయాంలో 250 కోట్లు ఖర్చు చేశాం ● సిరిసిల్ల చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి ● సిరిసిల్ల జిల్లాలో బిఆర్ఎస్ కార్యకర్తలపై వేధింపులు ఆపాలి ● కేటీఆర్ గారి ఫోటో పెట్టుకున్నందుకు టీ స్టాల్ ను తీసేయించిన దుర్మార్గపు ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ● రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే చేనేత జిల్లాగా పేరుపొందింది.. చేనేత కార్మికుల కోసం కేటీఆర్ గారు అనేక కార్యక్రమాలు చేపట్టారు ● వేములవాడలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ● మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత**



**వేములవాడ: ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రముఖ శైవ క్షేత్రమైన వేములవాడలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో మొదలైన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన అభివృద్ధి కొనసాగాలని అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....తెలంగాణకు కొంగుబంగారం లాంటి రాజరాజేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. వేములవాడ అభివృద్ధికి కేసీఆర్ గారు ఎంతో కృషి చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం కేసీఆర్ రూ. 250 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. అయితే, ప్రభుత్వాలు మారినంత మాత్రాన అభివృద్ధి ఆగవద్దని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో గుడి చెరువు వద్ద 30 ఎకరాలను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆలయానికి అందించిందని, ప్రస్తుతం అక్కడ అభివృద్ధి జరగడం లేదని స్థానికులు చెబుతున్నారని, కాబట్టి అక్కడ అభివృద్ధి పనులను కొనసాగించి త్వరగా పూర్తిచేయాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే చేనేత జిల్లాగా పేరు పొందిందని, చేనేత కార్మికుల కోసం నాడు మంత్రిగా కేటీఆర్ గారు అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడం లేదని, తద్వారా సిరిసిల్ల మళ్లీ ఉరిసిల్లగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, అన్ని నియోజకవర్గాలను ప్రభుత్వం సమానంగా చూడాలని సూచన చేశారు. సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ వేధింపులు ఎక్కువయ్యాయని, కేటీఆర్ గారి ఫోటో పెట్టుకున్నందుకు టీ స్టాల్ ను తీసేయించిన దుర్మార్గపు ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఇంత భేదభావం అక్కరలేదని, తక్షణమే ఇట్లాంటి కక్షపూరిత వ్యవహారాలను విరమించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.

# దేశంలోమతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించండి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి పిలుపు**




**తొర్రూర్ ఫిబ్రవరి 26 (వార్తా ప్రభ)**దేశంలో నరేంద్ర మోడీ గత 11 సంవత్సరాల కాలంలో మతోన్మాద విధానాలను పెరగడానికి ఊతమిస్తుందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28న న్యూఢిల్లీలో జరుగు అఖిల భారత సదస్సు జయప్రదం చేయాలని బుధవారం తొర్రూర్ లో ప్రచారం,సభ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని స్వయం ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థలను ఒక ప్లాను ప్రకారం నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆకాశాన్నంటుతున్న ధరలు అంతులేని నిరుద్యోగం, పేదరికం ఆకలి చావులు లాంటి మౌలిక సమస్యలను ఆలోచించకుండా మతం మత్తులో ప్రజలను ముంచుతున్నారని అన్నారు. మరోవైపు దేశ సహజ, సర్వసంపదను అంబానీ, అధాని లాంటి కార్పొరేట్ సంస్థల దోపిడీకి గేట్లు తెరిచారని విమర్శించారు. ప్రజల సాంప్రదాయ పండుగలని ఆచారాలను కూడా హిందుత్వ రంగు పులిమి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వీటిపై విశాల ఐక్య ఉద్యమాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి విధానాలపై సూత్ర బద్ధ పోరాటం చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్వపల్లి వెంకన్న మాచర్ల మురళి, బానోతు నందీశ్వర్,బానోతు రవీందర్, రాములు సుగుణమ్మ అనిత రాములమ్మ,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపురంలో అక్రమ మద్యం రాకెట్ భగ్నం

**పశ్చిమ గోదావరి జిల్లా అబ్కారీ, మద్యపానం నియంత్రణ అధికారి డా. కుమరేశన్**

**కోళ్ల ఫారంలో దాచిన 4,500 బాటిళ్ల నకిలీ మద్యం స్వాధీనం**





**భీమవరం, ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ఎక్సైజ్ అధికారులు అప్రమత్తమై అక్రమ మద్యం రవాణాపై దృష్టి సారించారు. ఈ క్రమంలో, పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో నిర్వహించిన దాడుల్లో భారీ పరిమాణంలో అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. తొలుత ఓ వ్యక్తిని రాయల్ గ్రాండ్ మాల్ట్ విస్కీ (180 ఏం.ఎల్.) రెండు బాటిళ్లతో అరెస్టు చేయగా, తదుపరి దర్యాప్తులో నర్సాపురం సమీపంలోని ఒక ఆక్వా ఫారంలో దాచిన 4,500 బాటిళ్లకు పైగా నకిలీ మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నర్సాపురం మండలంలోని కొప్పర్రు గ్రామానికి చెందిన 35 ఏళ్ల గొల్లమండల రాజబాబు, నర్సాపురం పట్టణానికి చెందిన 42 ఏళ్ల బార్రే జయరాజు అక్రమ మద్యం వ్యాపారంలో పాల్గొన్నట్లు నిర్ధారణ అయ్యింది. అధికారులు ఈ మద్యం రాకెట్‌లో రాజకీయ సంబంధాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ అక్రమ మద్యం సరఫరా వ్యవహారం నర్సాపురం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ బార్రే వెంకటరమణకు సంబంధం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆమె భర్త బార్రే జయరాజు ద్వారా ఎన్నికల సమయంలో భారీగా మద్యం నిల్వ చేసినట్లు సమాచారం. ఎన్నికల కోసం తీసుకువచ్చిన మద్యం నిల్వల్ని ఇప్పుడు అక్రమంగా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. పశ్చిమ గోదావరి జిల్లా అబ్కారీ, మద్యపానం నియంత్రణ అధికారి డా. కుమరేశన్ మాట్లాడుతూ, ఎంతటి ప్రతిష్టాత్మక వ్యక్తులైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ దాడిని నర్సాపురం ఎస్‌హెచ్‌ఓ రాంబాబు నేతృత్వంలో విజయవంతంగా అమలు చేశారు. సహాయ కమిషనర్ ప్రభు కుమార్, సహాయ మద్యపానం సూపరింటెండెంట్ ప్రసాద్ రెడ్డి ముఖ్య భూమిక వహించారు. ఈ ఆపరేషన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, ఉప కమిషనర్ శ్రీలత పర్యవేక్షించారు. ఇదే సమయంలో సమీక్ష సమావేశంలో కమిషనర్ నిశాంత్ కుమార్ , రాహుల్ దేవ్ శర్మ ఆదాయ సేకరణ, నేర నియంత్రణ చర్యలను సమీక్షించారు. ఎన్నికల నైతికతను దెబ్బతీసే అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడానికి అధికార యంత్రాంగాన్ని మరింత అప్రమత్తం చేశారు. దాడుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా అధికారులను అభినందించారు. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతుండగా, మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముంది.

# బడే వీర వెంకట్రావు ఆధ్వర్యంలో.. .. 4000 మంది భక్తులకు మజ్జిగ, పులిహోర పంపిణీ



**కోడూరు, ఫిబ్రవరి 26( వార్తా ప్రభ) :** మహాశివరాత్రి సందర్భంగా కోడూరు మండల పరిధిలో పలు గ్రామాల నుండి పెద్ద కళ్ళేపల్లి శివరాత్రి సందర్భంగా స్నానాలను ఆచరించ డానికి వెళుతున్న భక్తులకోసం బడే వారి పాలెం గ్రామానికి చెందిన శ్రీ వీరాంజనేయ రియల్ ఎస్టేట్ అధినేత బడే వీర వెంకటరావు 4000 మంది భక్తులకు పులిహోర,మజ్జిగ పంపిణీ చేశారు. కీర్తిశేషులు బడే వెంకటేశ్వరరావు, బడే వీరాంజనేయ స్వామి జ్ఞాపకార్థం గత నాలుగు సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నిర్వాహకులు వీర వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, పిట్టలంక సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ భావిశెట్టి ప్రభాకర్ రావు, గ్రామ పార్టీ కన్వీనర్ కంచర్లపల్లి వెంకటరమణ, తోట రాజేష్, బండే శివరామకృష్ణ, కొప్పనాతి అంజి, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ బడే పిచ్చయ్య, మాజీ సర్పంచ్ చింతకాంబాబు, నీటి సంఘాల వైస్ ప్రెసిడెంట్ గాదె భాస్కరరావు, గుత్తి ప్రసాద్, బడే సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# 6 గంటల వ్యవదిలో హత్య కేసును చేదించిన పోలీసులు.

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 26( వార్తా ప్రభ) :** పట్టణం కి సంబంధించిన ముగ్గురు యువకులు జల్సా లకు తిరుగుతూ అసాంఘిక కార్యకలాపాలకు,నేరాలకు పాల్పడడం జరుగుతుందని ఈ క్రమంలోని ఒక గ్యాంగ్ గా ఏర్పడి నేరాలను చేయాలనే ఒక దురుద్దేశంతో కొమ్మవార్ రవితేజ / లస్మా రెడ్డి, వ26, వృత్తి డ్రైవర్, క్రాంతి నగర్ నివాసం తమతో పాటు తిరుగుతూ నేరాలకు కలిసి పాల్పడదామని ఆలోచనతో అతనిని ప్రేరేపించడంతో అతను నిరాకరించి గత రాత్రి హత్యకు గురైన విషయం డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి పాత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ క్రమంలో బాధితుడు కొమ్మవారి రవితేజ భార్య కుమార్ ప్రవళిక ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నేరస్తులు పట్టణ నివాసస్తులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ముగ్గురు గత రాత్రి మద్యం సేవించి మద్యం మత్తులో పని ముగించుకుని ఇంటికి తిరిగి వెళుతున్న కొమ్మవర్ రవితేజ ను దారి మధ్యలో అడ్డగించి తమతో గ్యాంగులో తిరగమని ప్రేరేపించడంతో అతను నిరాకరించి వీరి మధ్య జరిగిన గొడవలో ముగ్గురు అతనిని అతి దారుణంగా కొట్టడం జరిగింది తదుపరి ఎ2 సిద్దు మరియు ఎ3 సాయిలు రవితేజను పట్టుకోగా ఎ1 గోల్డెన్ కార్తీక్ అనే వ్యక్తి అతనిని ఏడుసార్లు మెడ భాగంలో కత్తితో పొడిచి హత్య చేయడం జరిగిందని తెలిపారు. ఇదివరకే జిల్లాలో ఎ1,ఎ2 మరియు బాధితుడు రవితేజాలు పలు కేసుల్లో నిందితులుగా ఉన్న విషయాన్ని తెలియజేశారు. మొత్తంగా ఆరు గంటల వ్యవధిలోని ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీసులు కేసును చేదించి నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి హత్యకు కారణమైన కత్తిని (బటన్ నైఫ్) ,ముగ్గురి వద్ద నుండి 3 మొబైల్ ఫోన్లను, వినియోగించిన స్కూటీ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు

# లింగంపల్లి రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల సమస్యలూ పరిష్కరించండి

**-రైల్వే జనరల్ మేనేజర్ కు రామస్వామి యాదవ్ వినతి**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ):**సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మంగళవారం సాయంత్రం లింగంపల్లి రైల్వే స్టేషను తనిఖీకి వచ్చినపుడు వారికి ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాజీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఈ క్రింది విషయాలపై విజ్ఞాపన పత్రం సమర్పించారు. రాజ్ కోట్ ఎక్స్ ప్రెస్ మరియు హుస్సేన్ సాగర్ ఎక్స్ ప్రెస్ లను లింగంపల్లి రైల్వే స్టేషనులో ఆపవలెను. వికారాబాద్ - గుంటూరు మధ్య నడిచే పల్నాడు ఎక్స్ ప్రెస్ ను తెనాలి వరకు పొడిగించాలి. లింగంపల్లి - వైజాగ్ మధ్య నడిచే జన్మభూమి ఎక్స్ ప్రెస్ ను దుగ్గిరాలలో ఆపాలి. ఉదయం 10.00 నుండి సాయంకాలము 4.30 ని. వరకు రద్దు చేయబడిన ఎం ఎం టి ఎస్ రైళ్ళను మళ్ళీ పునరుద్ధరించాలి. లింగంపల్లి రైల్వే స్టేషనులో నాల్గవ నెంబరు ప్లాట్ ఫార్మ్ మీద వాడీ వెళ్ళే వైపున లిఫ్ట్ ఏర్పాటు చేయాలి. ప్లాట్ ఫార్మ్ నెంబరు ఒకటి నుండి రెండు,మూడు కలుపుతూ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఎస్కలేటర్ లేదా లిస్టుతో సికింద్రాబాదు వెళ్ళే వైపున ఏర్పాటు చేయాలి. ప్లాట్ ఫార్మ్ నెంబరు ఒకటి బయట పార్కింగ్ సదుపాయం పెంచాలి. పై విషయాలపై జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైల్వే అధికారులు కూడా పాల్గొన్నారు.

# మహా శివరాత్రి పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

**పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**పాలకుర్తి ఫిబ్రవరి 26 (వార్తా ప్రభ)**మహాశివరాత్రి పర్వదినాన్ని శివ భక్తులు అత్యంత పవిత్రమైన దినంగా జరుపుకోవాలని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పాలకుర్తి మండలంలోని లక్ష్మీ సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని చెప్పారు. ఈ రోజు ముఖ్యంగా ప్రజలు భక్తి ఆధ్యాత్మికతను పెంచుకునే రోజు కాబట్టి, అందరూ భక్తిశ్రద్ధలతో ఉండాలని, స్వామి దయతో ఆత్మ శాంతిని పొందాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గ ప్రజ లు ఆయురారోగ్యాలతో, సకల సౌభాగ్యాలతో, విలసిలాలని ఆమె స్వామి వారిని వేడుకున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా నేడు పాఠశాలలకు సెలవు.

**హైదరాబాద్ ఫిబ్రవరి 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే తెలంగాణ శాసన మండలి ఎన్నికలకు ముందు, రాష్ట్రంలోని 24 జిల్లాల్లోని పాఠశాలలకు ఫిబ్రవరి 27, 2025న సెలవు ప్రకటించింది. విద్యా ప్రక్రియలో కనీస జోక్యం లేకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా ఈ సెలవు ప్రకటించబడింది. ఎన్నికల రోజున శాంతిభద్రతలను కాపాడటానికి ఈ జిల్లాల్లోని పాఠశాలలను మూసివేస్తామని ప్రధాన కార్యదర్శి శాంతికుమార్ ప్రకటించారు. ఈ జిల్లాల్లో ఎన్నికలు జరుగుతున్నందున విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండటానికి ఈ చర్య ఉద్దేశించబడింది. ఫిబ్రవరి 27న, ఈ జిల్లాల్లోని పాఠశాలలు మూసివేయబడతాయి మరియు ఆ రోజు ఎటువంటి విద్యా కార్యకలాపాలు ఉండవు. ఫిబ్రవరి 27న హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, కరీంనగర్, నిజామాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, మహబూబ్ నగర్, సంగారెడ్డి, ఆదిలాబాద్, పెద్దపల్లి, జగిత్యాల, జగిత్యాల, సిరిసిల్ల, నిర్మల్, మంచిర్యాల, రాజన్నపల్లి, జయశంకర్ భూపాలపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సెలవులు జనగాం, భద్రాద్రి కొత్తగూడెం, మెదక్, మహబూబాబాద్. ఈ జిల్లాలన్నింటికీ రేపు ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి, పాఠశాలలు మూతపడడం వల్ల లాజిస్టికల్ సేవలను సులభతరం చేయడం ద్వారా పోలింగ్ ప్రక్రియను సులభతరం చేసే అవకాశం ఉంది.

### మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కుటుంబ సభ్యులతో ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 26( వార్తా ప్రభ),.**జైనథ్ మండలం స్వగ్రామం ఆడ లో గల శివాలయాన్ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కుటుంబ సమేతంగా బుదవారందర్శించుకున్నారుకుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు .ఆలయ కమిటి సభ్యులు,నిర్వాహకులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం వేద పం డితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు,అభిషేకాలు జరిపి పరమ శివుడిని కొలిచారు. అంతకుముందు గ్రామంలో నిర్వహించిన పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.... పరమ శివుడి కృపా కటక్షలతో ప్రజలంతా సుభిక్షంగా జీవించాలని అన్నారు. ప్రజలందరికి మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలియచేశారు.



# పరమ శివుడి కృపా కటాక్షలు ప్రజలకు సిద్ధించాలి : ఎమ్మెల్యే రాము

● మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.. ప్రజా శ్రేయస్సును కాంక్షిస్తూ.. మహాదేవుని అభిషేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





**గుడివాడ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** పరమ శివుడి కృపా కటాక్షలు రాష్ట్ర ప్రజలకు సిద్ధించాలని.. ప్రజలందరినీ మహాదేవుడు చల్లగా చూడాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డులోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఉదయం పాల్గొన్నారు. ముందుగా పూర్ణకుంభంతో ఎమ్మెల్యే రాముకు వేద పండితులు స్వాగతం పలికారు. స్వామివారి కల్యాణ వస్త్రాలను శిరస్సుపై ఉంచుకొని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యే రాము దేవస్థానంలో ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం ప్రజల శ్రేయస్సును కాంక్షిస్తూ అభిషేక పూజల్లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే రాము మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడులవాడగా ప్రసిద్ధిగాంచిన గుడివాడలో ఎంతో వైభవంగా జరుగుతున్న మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. మహాదేవుని కరుణ కటాక్షాలు రాష్ట్ర ప్రజలు మరియు కూటమి ప్రభుత్వంపై ఉండాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. దేవస్థానం ఈవో కందుల గోపాలరావు, టిడిపి నాయకులు పట్టపు చిన్న, వేద పండితులు, పలువురు కూటమి నాయకులు, ఎమ్మెల్యే రాముతో కలిసి శివరాత్రి వేడుకల్లో పాల్గొన్నారు.

**వేద పండితులకు సన్మానం.. :** శివరాత్రి సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ మాదల్ల రామకృష్ణ (ఆర్.కె.) వేద పండితులకు సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఆర్.కె. మాట్లాడుతూ నదీ స్నానాలు, ఉపవాసం, జాగరణ దీక్షలను అత్యంత నిష్ఠతో ఆచరిస్తున్న భక్తులకు ఆ శంకరుడు సకల శుభాలను, ఆనంద ఆరోగ్యాలను అనుగ్రహించాలని, రాష్ట్ర అభివృద్ధి అయ్యి పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ పరమేశ్వరుని కోరుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే వారియర్స్, గుడివాడ పట్టణ వేద పండితులు పాల్గొన్నారు.

**ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. :** శివరాత్రి సందర్భంగా మామిళ్లపల్లి చిన్న నారాయణరెడ్డి వితరణతో ఏలూరు రోడ్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నారాయణస్వామి కళ్యాణ మహోత్సవం లో ది వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ, వాకర్స్ మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇందులో సుమారు 1000 మంది పైన పేదలు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ డిప్యూటీ గవర్నర్ పామర్తి కేశవరావు, డిస్ట్రిక్ట్ ట్రెజరర్ నారాయణ రెడ్డి, పొన్నూరు రామకృష్ణ, కే. కృష్ణమూర్తి, సిహెచ్ మల్లిక్, డాక్టర్ లక్ష్మీనారాయణ డిఆర్బీ ప్రసాద్ అనేకమంది వాకర్స్ మిత్రులు పాల్గొన్నారు.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ డీ.కే బాలాజీ..



**గుడివాడ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** స్వేచ్ఛాయుత, పారదర్శక, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధం చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సంబంధించి గుడివాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని బుధవారం ఉదయం కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ నెల 27 గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉన్న నేపథ్యంలో పోలింగ్ విధులు నిర్వహించడానికి కేటాయించిన సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. తొలుత ఎన్నికల సిబ్బంది సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వాహనాల్లో వెళ్లే విధానం చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు. కలెక్టర్ వెంట గుడివాడ ఆర్డీవో జి. బాలసుబ్రమణ్యం ఉన్నారు.

## శ్రీ ద్వారకా సాయి సేవా సమితి వారిచే భక్తులకు భారీ అన్నసమారాధన..



**గుడివాడ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** బుధవారం శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో సాక్షాత్తు సదాశివుని రూపమే సాయి రూపముగా వెలిగిన వెలసిన ఆ సాయినాథుడు అందరి అరాధ్య దైవం. ఆ సాయినాధునికి అభిషేకాలు ద్వారకా సాయి సమితి నిర్వహించిన అన్నదాన కార్యక్రమం స్థానిక కన్యకా పరమేశ్వరి అమ్మవారి గుడి ప్రాంగణంలో ఆ సంస్థ చైర్మన్ జవ్వాజి గంగరాజు సహకారంతో అమ్మవారి గుడిలో నిర్వహించారు. ఈ కార్యక్రమము శ్రీ ద్వారకా సాయి సేవా సమితి సభ్యులు ఇతరులతో రంగ రంగ వైభవముగా నిర్వహించినారు. ఈ సందర్భంగా శ్రీ ద్వారకా సాయి సేవా సమితి అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి శివుడు సాయి ఒకటి అని అని తెలుపుతూ మాట్లాడడం తరువాత జవ్వాజి గంగరాజు, నగరేశ్వర స్వామి సన్నిధిలో జరపడం అభినందనీయం అన్నారు. వైస్ ప్రెసిడెంటు మరీదు శ్రీనివాసరావు, సెక్రటరీ నారాయణమూర్తి, కోశాధికారిలక్ష్మి, అన్నదానం కన్వీనర్ వెంకటలక్ష్మి, భానుమతి సభ్యులు దండమూడి జయలక్ష్మి, ఢిల్లేశ్వరావు హైమావతి జన్య అరుణ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ వాకర్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు..




**గుడివాడ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ పెర్మెంట్ ప్రాజెక్ట్ లో భాగంగా లైఫ్ పెట్రోన్ సభ్యులు జి. ప్రభాకర్ రావు వితరణతో స్థానిక విజయవాడ రోడ్ లోని శాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు నెలవారీ పచారి సరకులు, బియ్యం, కూరగాయలు, పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోన రామారావు, సెక్రటరీ దిమ్మిటి శ్రీనివాస్, లింగం చిట్టి బాబు, ఎం.వి.జి ఆంజనేయులు గారు, పొన్నూరు సత్యన్నారాయణ, మున్నాలూరి రామకృష్ణ, బొప్పన కుటుంబ రావు, వంగపండు బ్రహ్మాజీ, కందిపల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గుడివాడ –బైపాస్ రోడ్ లో ఉన్న మమత వృద్ధాశ్రమం నందు వృద్ధమాతలకు మధ్యాహ్నామునకు మరియు సాయంత్రం వరకు సరిపడా భోజనాలను చిన్న నారాయణరెడ్డి వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ, డిప్యూటీ గవర్నర్ పామర్తి కేశవ, సిహెచ్ మల్లిక్, సురేంద్ర, డిఆర్బీ ప్రసాద్, కే. కృష్ణమూర్తి, వీర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా రహదారుల అభివృద్ధికి అంచనాలు..



**గుడివాడ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణంలో రహదారుల అభివృద్ధికి తక్షణం డీపీఆర్ సిద్ధం చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశాలతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ(మోర్త్) అధికారులు గుడివాడ పట్టణంలో కార్యాచరణ ప్రారంభించారు. జాతీయ రహదారులు సంస్థ డీఈఈ సత్యన్నారాయణ, ఏఈ శరత్‌చంద్ర నేతృత్వంలో సిబ్బంది డీపీఆర్ కోసం మార్కెట్ సెంటర్ నుంచి నెహ్రూచౌక్ మీదుగా వీకేఆర్ కళాశాల వరకు కొలతలు వేశారు. వీధి దీపాలు, రెండు వైపులా డ్రెయిన్లు, వాటిపై టైల్స్ తదితరాల నిర్మాణానికి అంచనాలు రూపొందిస్తున్నారు. పట్టణం నలుమూలల రహదారులు, బైపాస్ రోడ్డు అభివృద్ధి, రెండు వైపులా సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి అంచనాలు రూపొందించే పనులు శరవేగంగా సాగుతున్నాయి.

## డ్వాక్రా మహిళలు తయారు చేసిన వస్తువుల కొనుగోలు ఆన్‌లైన్‌లో లభ్యం

● మెప్మా సియంయం బసవేశ్వరరావు



**గుడివాడ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** పట్టణ పేదల నిర్మూలన సంస్థ మిషన్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ డైరెక్టర్ అధ్యర్యంలో మహిళల తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేసేందుకు అన్‌లైన్ పద్ధతిలో కొనుగోలు చేసి వారిని ప్రోతహించాలని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సియంయం బసవేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక కైకాల సత్యనారాయణ పురపాలక కళామందిరంలో మెప్మా అధ్వర్యంలో అన్‌లైన్ కొనుగోలు యాప్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేడు సమాజంలో అనేకమైన మార్పులు వస్తున్నా.. ఈ సందర్భంలో మనిషి ఆలోచన విధానం కూడా మారుతూ వస్తుందన్నారు. ప్రతి వారి చేతిలో ఫోన్ ఉండటం ద్వారా నేడు ప్రతి వారు అన్‌లైన్ ద్వారానే అనేక క్రయ విక్రయాలు జరుగుతున్నయన్నారు. మార్చి 8న అంతార్జాతీయ మాహిళా దినోత్సవ సందర్భంగా స్వయం సహాయక మహిళ ద్వారా తయారు చేయబడిన ఉత్పత్తులను అన్‌లైన్‌లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గుడివాడ లోని ప్రతి సంఘం సభ్యులు అన్‌లైన్‌లో కొనుగోలు చేసేవిధంగా సిఓలు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఓలు, ఆర్పిలు, డ్వాక్రాసంఘులు లీడర్లు పాల్గొన్నారు.

## హరహర మహాదేవ శంభో...

● భక్తులతో పోటెత్తిన దక్షిణ కాశీ




**పెదకళ్ళేపల్లి/అవనిగడ్డ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి కొలువై దక్షిణ కాశీగా పేరుగాంచిన చారిత్రక గ్రామమైన పెదకళ్ళేపల్లి మహా శివరాత్రి పండుగ సందర్భంగా భక్తజనులతో పోటెత్తింది. కృష్ణజిల్లా మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లిలో వేంచేసియున్న శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి వారి ఆలయం చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల్లో ఒకటిగా ప్రసిద్ధి గాంచి భక్తజనుల నీరాజనాలు అందుకుంటుంది. ఆర్తితో స్వామివారిని సేవిస్తే కొంగుబంగారమై సకల శుభాలు సిరిసంపదలు కలుగుతాయి భక్తుల విశ్వాసం. ఈ క్షేత్రంలో కృష్ణా నది దక్షిణ వాహినిగా ప్రవహించి సాగరసంగమం వద్ద విలీనం మవుతుంది దీంతో ఈ చారిత్రక పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా ప్రసిద్ధి. ఈక్షేత్రంలో పితృదేవతలకు పిండప్రదానాలు, తర్పణాలు అర్పించడం ఆనవాయితీగా వస్తోంది. బుధవారం మహా శివరాత్రి పండుగ సందర్భంగా వేకువజాము నుండే పితృదేవతలకు పిండప్రదానాలు, తర్పణాలు అర్పించి స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. గర్భాలయంలో కొలువైన స్వామివారికి ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజాదికాలు నిర్వహించి, తదుపరి భక్తులను దర్శనానికి అనుమతించారు. రాత్రి సమయంలో ఆలయ అనువంశిక ధర్మకర్త, చల్లపల్లి జమిందారీ వారసులు పూజాకార్యక్రమాల్లో పాల్గొనగా ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజాదికాలు నిర్వహించి జాగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. తెల్లవారుజామునుండే భక్తుల రద్దీ కొనసాగింది. ఆలయ సహాయ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద రావు పర్యవేక్షణలో సిబ్బంది భక్తులకు ఏ అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు. అవనిగడ్డ డిఎస్పీ నేతృత్వంలో చల్లపల్లి పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. గ్రామంలో వీధులన్నీ భక్తుల రద్దీతో జనసంద్రంగా మారాయి. ఇదే విధంగా చల్లపల్లి మండలంలో పుట్టతీర్థంగా విరాజిల్లుతున్న యార్లగడ్డ లో వేంచేసియున్న శ్రీ నాగమల్లి కోటేశ్వర స్వామివారి ఆలయంలోనూ భక్తులు రద్దీ కొనసాగింది. పశుపోషకులు తమ పశు సంపదతో తరలివచ్చి ఆలయ ప్రదక్షిణ చేసి తమ మొక్కు బడులు చెల్లించుకున్నారు. నడకుదురు పృధ్వీశ్వర స్వామివారి ఆలయంతో పాటు అవనిగడ్డ నియోజకవర్గంలోని శివాలయాలన్నింటిలో స్వామివార్లను భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శివనామస్మరణతో ఆలయాలు పరిసరాలు మార్మోగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

## జనసేన ఆవిర్భావ సభ సమన్వయకర్తగా "బూరగడ్డ శ్రీకాంత్"



**గుడివాడ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** మార్చి 14వ తేది పిఠాపురంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అహర్నిశలు కృషిచేస్తామని రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్తగా నియమితులైన గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను రాజా నగరం శాసనసభ్యులు బత్తుల రామకృష్ణ, పార్టీ నేతలు, వీర మహిళలతో కలసి ఆవిర్భావ సభను విజయవంతం చేయడంలో నావంతు కృషి చేస్తానన్నారు. తనను రాజానగరం సమన్వయకర్తగా తనపై బాధ్యతలు ఉంచినందులకు జనసేన వ్యవస్థాపకులు, డిప్యూటీ సియం కొణిదల పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, ఎంఎల్‌సి హరిప్రసాద్ తదితర పార్టీ ముఖ్యనాయకులకు అలాగే గుడివాడ నియోజకవర్గ జనసేన నాయకులకు, వీర మహిళలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మండలంలో వైభవంగా శివరాత్రి ఉత్సవం




**కంకిపాడు,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** మండలంలోని పలు గ్రామాల్లో శివాలయాల్లో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయాల ప్రాంగణాలను వివిధ రకాల పూలుతో అలంకరించారు. ఆయా దేవాలయ ప్రధాన అర్చకులు తెల్లవారుజామునుంచే స్వామివారికి అభిషాకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునుంచే ఆలయాలకు భక్తులు చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. పలు శివాలయాలు భక్తుల శివనామస్మరణతో మారుమోగాయి. అదే విధంగా మద్దూరు గ్రామం కృష్ణానదీ పరివాహక ప్రాంతం ఎన్టీఆర్ ఘాట్ వద్దకు భక్తులు ఉదయం నుంచి కృష్ణా నదిలో స్నానాలు ఆచరించి పూర్వీకులకు పిండప్రదానం చేశారు. శ్రీ రుద్రేశ్వరస్వామి శివాలయంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు గొంది శివరామకృష్ణ కుటుంబ సమేతం స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచాయతీ, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది నదీ స్నానాలకు వచ్చి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా తగు ఏర్పాట్లు చేసి నిరంతరం పర్యవేక్షించారు. కృష్ణా నదీ లోతట్టు ప్రాంతానికి వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. నావలు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. సుమారుగా 30వేల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించడానికి వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్ తెలిపారు.

## ఎమ్మెల్యే వసంత నివాసంలో ప్రత్యేక పూజలు

● కన్నుల పండుగగా మహాశివరాత్రి వేడుకలు ● హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) , ఎమ్మెల్యేలు, తెదేపా నేతలు, కూటమి కుటుంబ సభ్యులు.



**నందిగామ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఘనంగా నిర్వహించారు. ఆయన స్వగ్రామమైన నందిగామ మండలం ఐతవరం గ్రామంలోని స్వగృహంలో బుధవారం ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఆయన సతీమణి శ్రీమతి శిరీష కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా విఘ్నేశ్వర పూజ నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ సంప్రదాయం ప్రకారం పూజ కార్యక్రమం కొనసాగించారు. పరమేశ్వరుని ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆకాంక్షించారు. లోకమంతా మార్మోగుతున్న శివనామస్మరణతో ఆ భోళా శంకరుడు మీరు కోరుకున్న ప్రతి వరాన్ని ప్రసాదించాలని, మీ ఇంటిల్లిపాదికీ ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, విజయాన్ని అందివ్వాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐతవరంలోని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు నివాసం కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో మాజీ హోంమంత్రి వర్యులు వసంత నాగేశ్వరరావు , వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు , ఏపీ మాదిగ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి , విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివ నాథ్ (చిన్ని), ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురాం , ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు , కొలికపూడి శ్రీనివాసరావు , శ్రీ రాం రాజగోపాల్ , బొండా ఉమామహేశ్వరరావు , మాజీ మంత్రి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా , ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్తు మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ , మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , మైలవరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), టీడీపీ నాయకులు, ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, మీడియా సోదరులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## శివ శివ కళ్ళు తిరుగుతున్నాయి



**విస్సన్నపేట,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో తిరుణాల సందర్భంగా గట్టు పైన 20 రూపాయల ఎమ్మార్పీ వాటర్ బాటిల్ 50 రూపాయలు పది రూపాయలు దొరకలిగిన బాటిల్ 30 రూపాయలు అమ్మకాలు జరపడంతో భక్తులు కళ్ళు వాటి ధరలకు తిరుగుతున్నాయని సర్వత్ర అనుకుంటున్నారు.

## పాదగయ క్షేత్రాన్ని దర్శించుకున్న కలెక్టర్ షణ్మోహన్



**పిఠాపురం,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారిని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ దర్శించుకున్నారు. మహా శివరాత్రికి సంబంధించి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..పిఠాపురం పాదగయ క్షేత్రంలోని కుక్కుటేశ్వర స్వామి దేవస్థానాలను సందర్శించి దర్శనం చేసుకున్నారు. అనంతరం మహా శివరాత్రి సందర్భంగా స్నాన ఘట్టం, దర్శన మార్గాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, భోజన ఏర్పాట్లు, బందోబస్తు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు ఏర్పాటు, సాధారణ ప్రజలు, విఐపిల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, బారికేడ్ల ఏర్పాటు, భక్తుల రద్దీని నియంత్రించేందుకు క్యూలైన్లు వంటి ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. దేవాలయ, ధర్మదాయ శాఖ, రెవిన్యూ పోలీస్, రోడ్డు మరియు భవనాలు, ఇరిగేషన్ పురపాలక, మత్స్య, వైద్య ఆరోగ్యం, తదితర శాఖల అధికారులతో కలిసి ఆలయ ప్రదేశాలను పరిశీలించి, ఏర్పాట్లపై అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టరు వెంట పిఠాపురం కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం ఈవో జగన్మోహన్ శ్రీనివాస రావు,పిఠాపురం మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపీడీఓ, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోలిస్ శాఖ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద పంపిణీ చేసిన ఫ్రెండ్స్ సర్కిల్



**పిఠాపురం,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** " ఫ్రెండ్స్ సర్కిల్ " ఆధ్వర్యంలో అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమం బుధవారం పట్టణంలోని స్థానిక రాజీవ్ గాంధీ మున్సిపల్ హైస్కూల్ దగ్గర నిర్వహించారు. ప్రతి ఏటా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఉదయం ప్రసాద పంపిణీ సుమారు రెండు వేల మందికి, మధ్యాహ్నం అన్న ప్రసాద పంపిణీ సుమారు ఐదు వేల మందికి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానికి పోటెత్తిన భక్తులు

- శివనామం,శంకు నాదాలతో మారుమోగిన ఆలయ ప్రాంగణం
- భక్తులకు అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు
- భక్తులకు భారీ అన్న ప్రసాద వితరణ





**నందిగామ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** మహాశివరాత్రి పర్వదినాన దక్షిణ కాశీగా పేరుగాంచిన నందిగామ మండలం దాములూరు కూడలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సహిత సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం హర హర మహాదేవ శంభో శంకర... జంగమదేవర్ల గంటానాదం శంకునాథలతో మారుమోగాయి.బుధవారం తెలుగు ఉభయ రాష్ట్రాల పలు ప్రాంతాల నుండి తెల్లవారుజాము నుండి భక్తులు వైరా సంగంలో పుణ్య స్థానాల ఆచరించి, సంగమేశ్వర స్వామి దర్శించుకునేందుకు పోటెత్తారు. మధ్యాహ్నం వరకు భక్తులు జూలైలో భక్తులతో కటికటలాడుతూ మండుటెండను సైతం లెక్కచేయకుండా క్యూలైన్లో నిలబడి సంఘమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వైరా సంఘము వద్ద పితృదేవతలకు పెండ ప్రధానం దేవర్ల పూజలు నిర్వహించారు. జంగమదేవర్ల గంటా శంకు నాదాలతో పాటు కొమ్ముదేవర్ల కొమ్ము బూరలు డప్పులతో వైరా సంఘం సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంతాలు మారుమోగాయి. సంగమేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ పవన్ కళ్యాణ్, ఆలయ ఈవో నారాయణ నరసింహమూర్తి, సిఐ వైవి లక్ష్మి నాయుడు, ఎస్సై అభిమన్యు లు, కెవిఆర్ కళాశాల ఎన్ సి సి విద్యార్థులు క్యూ లైన్ లో భక్తులకు ఇబ్బందులు కరక్కుండా స్వామివారిని దర్శనం అయ్యే విధంగా, వైరా సంఘము వద్ద భక్తులకు పుణ్య స్థానాల ఆచరించిన భక్తులకు దుస్తులు మార్చుకునేందుకు దేరాలు ఏర్పాటు చేసి సహాయ సహకారాలు అందించారు.. నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, ప్రముఖులు సంగమేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వాసవి క్లబ్ సభ్యులు, వీరులపాడు మండల నికి చెందిన కోయ రమేష్ ల సౌజన్యంతో క్యూలైన్లో భక్తులకు మంచినీరు మజ్జిగ పంపిణీ చేశారు. భారీగా పాల్గొన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యంగా కలవకుండా సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలి



**అమలాపురం,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** పట్టభద్రుల శాసన మండలి పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పారదర్శకం నిష్పక్షపాతం,సజావుగా నిర్వహించాలని స్థానిక ఆర్డిఓ కె.మాధవి పోలింగ్ సిబ్బందికి పిలుపునిచ్చారు. బుధవారం వెచ్చవారి అగ్రహారంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నందు పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ గురువారం నిర్వహించ నున్న ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల శాసనమండలి పట్ట భద్రుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ సామాగ్రిని పోలింగ్ సిబ్బందితో తర లించినట్లు తెలిపారు. పోలింగ్ సామాగ్రి అయిన బ్యాలెట్ బాక్సులు, ఓటర్ జాబితా మార్కుడు కాపీలు, వరుస క్రమంలో పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్ల వివరాల చార్టులు, బ్యాలెట్ పత్రాలు, ఇ%శీ%డేలిబుల్ ఇంక్, స్కెచ్ పెన్ను, చాలెంజ్,టెండర్ ఓట్ల పత్రాలు, చట్టబద్ధమైన కవర్లు, చట్టబద్ధం కానీ కవర్లు, వాటి సీళ్ళు తదితర సామగ్రిని చెక్ లిస్టు ప్రకారం పోలింగ్ సిబ్బం దికి సామాగ్రిని అం దించి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు పోలింగ్,భద్రత సిబ్బందితో సహా వాహనాలలో తరలించడం జరిగిందని ఆమె తెలిపారు.డివిజన్ పరిధిలో 45 పోలింగ్ కేం ద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పోలింగ్ నిర్వహణకై 5 జోన్లుగా విభజించి 5 సెక్టార్లను ఐదు రూట్లను ఏర్పాటు చేయడం జరి గిందన్నారు.45 పోలింగ్ కేంద్రాలు పోలింగ్ నిర్వహణకు గాను 270 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు ఆమె తెలిపారు.పోలింగు ను గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభించేందుకు వీలుగా గురువారం తెల్ల వారు జామునే సిట్టింగ్ ఏర్పాట్లు,పోటీలోని అభ్య ర్థుల జాబితాల చార్టులు ప్రదర్శన రహస్య ఓటింగ్ కు భంగం వాటిల్లకుండా ఓటింగ్ కంపార్ట్మెంటు వంటి అన్ని ఏర్పాట్లు ముందుగానే పోలింగ్ సిబ్బంది ఏర్పాటు చేసుకుని గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిష్పక్షపాతంగా నిర్వహించి విజయవంతం గావించాలని సూచించారు ఈ కార్యక్రమంలో తహశీల్దారు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్వడంలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

- శివ క్షేత్రానికి పోటెత్తిన భక్తులు
- తెల్లవారుజాము నుంచే భక్తుల పుణ్యస్నానాలు, అభిషేకాలు
- శివనామస్మరణతో మార్మోగిన ఆలయం







**మైలవరం,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** మండలంలోని వెల్వడం గ్రామంలో మహా శివరాత్రి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సర్వాంగ సుందరం గా తీర్చిదిద్దిన శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయానికి భక్తులు వేకువ జాము నుంచే పోటెత్తారు.ఆలయంలో భక్తులు పుణ్యస్నానాలు చేసి హర హర మహాదేవ శంభో శంకరా అంటూ శివనామస్మరణ చేస్తూ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆ పరమ శివుడిని కొలుస్తూ రుద్రాభిషేకాలు చేశారు. మరోవైపు ఆలయ ప్రాంగణం వద్ద పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలకు మైలవరం పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నట్లు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు వెల్లడించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి





**జి.కొండూరు,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** శాసనమండలి ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తహశీల్దార్ సిహెచ్.వెంకటేశ్వర్లు బుధవారం వెల్లడించారు. జి.కొండూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో రెండు పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు.ఈ రెండు పోలింగ్ బూత్ లలో మొత్తం 1744మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తహశీల్దార్ తెలిపారు. మైలవరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 4 పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తహశీల్దార్ అబ్దుల్ దరియా తెలిపారు.ఈ నాలుగు పోలింగ్ కేంద్రాలలో మొత్తం 2605 మంది పట్టభద్రులు తమ హక్కు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.100 మీటర్ల రేడియస్ లో ఎన్నికలను ప్రభావితం చేసేలా ఎలాంటి ప్రచారం జరగడా నికి వీలులేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లుతెలియజేశారు. ఇప్పటికే పోలింగ్ సిబ్బంది పోలింగ్ బూతులకు చేరుకున్నారని అన్నారు.

# జాతీయస్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లిలో శ్రీ అరిగెల రంగయ్య జాతీయ స్థాయి వాలీబాల్ గవర్నమెంట్ ను ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ప్రారంభించారు. కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానంద రావు,రాష్ట్ర మార్క్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్నికల పరిశీలకులు కర్రోతు బంగార్రాజు , రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు,మాజీ జెడ్పీ టీసీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ,రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గా,ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులు అరిగెల నానాజీ,జనసేన నాయకులు నల్లా శ్రీధర్ , ఆకుల బుజ్జి ,యేడిద శ్రీను,గొల్లకోటి చిన్న , చీకట్ల ఏసుబాబు,ఆకేటి పెద్ద తదితరులు పాల్గొన్నారు.

# మాల్టో విశ్వాసుల పిల్లల కోసం కార్నివెల్



**కాకినాడ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :**కాకినాడ క్రేగ్ మెమోరియల్ చర్చి ఆవరణలో కార్నివల్ 2025 అట్టహాసంగా ప్రారంభమైనది. ఈ కార్యక్రమం పాస్టర్ శ్యామ్ బెన్ని, డాక్టర్ పి వి ప్రసన్నకుమార్,బ్రదర్ డీ జెడ్ సుధాకర్ ఆధ్వర్యంలో ఈ కార్నివల్ ప్రారంభించారు. ఈ కార్న్ వెల్లి లో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాల స్టాల్స్ వివిధ రకాల స్టాల్స్ ను తిలకించారు.ఈ సందర్భంగా వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేశారు.వైద్య శిబిరంలో రక్తపరీక్షలు చేసి వైద్య సదుపాయములను కల్పించారు.జార?ండ్ రాష్ట్రంలోని మాల్టో విశ్వాసుల పిల్లలు ప్రాథమిక విద్యకు సహకరించే ఉద్దేశంతో ఈ కార్న్ వెల్లి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమాల ద్వారా వచ్చే సొమ్ములు మాల్టో ప్రజల పిల్లలకు ఇవ్వాలని ఉద్దేశంతో ప్రతి ఏడాది ఈవిధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో రంగరాయ వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ పి వి. ప్రసన్నకుమార్, డాక్టర్ అనిల్ కుమార్,ల్యాబ్ అనలిస్టు,పారా మెడిక్ డిఎల్ .రాజు పవన్ ల్యాబ్ ఇంచార్జి నాని, ల్యాబ్ టెక్నీషియన్ రవికుమార్ హెల్త్ అసిస్టెంట్ బి.సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించిన కూనసాని నాగబాబు



**కృత్తివెన్ను,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను గుడిదిబ్బ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడు రోజులపాటు భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కూనసాని నాగబాబు తన తల్లి కృష్ణవేణి జ్ఞాపకార్థం శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం వద్ద నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సతీసమేతంగాఈ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన మాతృమూర్తి కృష్ణవేణి జ్ఞాపకార్థం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్న కూనసాని నాగబాబు కు ఆ శివుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కూటమి నాయకులు కృత్తివెన్ను అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మహా శివ రాత్రి సందర్భంగా భక్తుల పోటెత్తిన శివాలయాలు






**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం, మరియు అంభికేశ్వర స్వామి దేవాలయం లో బుధవారం తెల్లవారు జామున 4 గంటల నుండి భక్తులు క్యూ లైన్లో శివ పార్వాతులను దర్శంచు కున్నారు. ఆలయ పూజారి భాస్కర శర్మ భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్ధ ప్రాసాదాలను అందజేశారు. తెల్లవారు జామునే శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ మాజీ చైర్మన్, అయ్యప్ప సేవా సమితి మండల అధ్యక్షులు వాసిరెడ్డి బేనర్జీ, చింతల, సీతారామయ్య, బీసీ నాయకులు తిరుపతమ్మ అమ్మ వారి కేశ ఖండన శాల అధ్యక్షులు కొలిపాక, బ్రాహ్మం, ఆర్య వై శ్య ప్రముఖులు స్వామి గోపాలరావు, తదితరులు శివపార్వాతులను దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శివరాత్రి రోజు ఇలా చేస్తే శివుడు భక్తులు మొర తప్పక వింటాడు... మహా శివ రాత్రి రోజు రాత్రంతా భక్తులు మేలుకొని జాగరణ చేసి శివ భజనలో లీలమై ఉంటారు. అయితే ఆ పరమేశ్వరుడి ని ప్రసన్నం చేసుకోవడం చాలా సులభమని అంటున్నారు. బిల్వ పత్రం ( మారేడు ఆకు ) నీటితో శివ లింగాన్ని పూజిస్తే చాలు, అలాగే పెరుగులో తేనే కలిపి శివ లింగానికి అభిషేకం చేయాలి. శివుడుని అభిషేక ప్రి యు డు అనిఅం టారు, పెరుగులో తేనే కలిపి అభిషేకం చేయడం వల్ల శివుడు సంతోషిస్తాడని పండితులు చెబుతున్నారు.

# ఎన్నికల ఏర్పాట్ల పర్యవేక్షణలో ఎంపీ సానా సతీష్ బాబు



**కాకినాడ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కాకినాడ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు.ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంతో కలిసి తుని, ప్రత్తిపాడు, పిఠాపురం,పెద్దాపురం, కాకినాడ,కాకినాడ రూరల్ తదితర నియోజకవర్గాలకు వెళ్లారు.ఎన్నికలకు పోలింగ్ జరగనున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ తరపున పరిశీలనకు వెళ్ళారు.కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయానికి తెదేపా,జనసేన నేతలు చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సరళి ఏవిధంగా ఉండబోతుందో విచారించారు. ఓటు హక్కు కలిగిన పట్టభద్రులంతా తప్పనిసరిగా పోలింగుకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. పట్టభద్రులను చైతన్యపరిచే విధంగా ఏ విధమైన ప్రచార శైలి నిర్వహించారో ఆరా తీశారు. కూటమి ప్రభుత్వంపై నిరుద్యోగులు సానుకూల దృక్పథంతో ఉన్నారని,ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం తథ్యమని స్పష్టం చేశారు.గడిచిన ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగ శాతం భారీగా పెరిగిందని. పారిశ్రామికీకరణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న విషయాన్ని నిరుద్యోగులంతా అవగాహనకు వచ్చారని తెలిపారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప,కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జగ్గంపేటలో ఎమ్మెల్యే నెహ్రూ తనయుడు జ్యోతుల నవీన్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ),జనసేన పార్టీ పిఠాపురం ఇన్ఛార్జి మరెడ్డి శ్రీనివాస్ తదితరులను ఆయా ప్రాంతాల్లో ఎంపీ సానా సతీష్ బాబు కలిసారు.

# బైలాజికల్ ఇ లిమిటెడ్ వికాస్ ప్రాంగణ ఎంపికలకు అవకాశం



**విస్సన్నపేట,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** స్థానిక వికాస్ పీజీ కళాశాల నందు బైలాజికల్ ఇ లిమిటెడ్ క్యాంపస్ ఎంపికలు ప్రముఖ ఔషధ సంస్థ 28వ తేదీన నిర్వహించనున్నట్లు వికాస్ విద్యా సంస్థల అధినేత నరేడ్ల నర్సిరెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు. 20 23 -24, 20 24- 25 ఎం ఎస్ సి, బీఫార్మసీ, బీఎస్సీ సంబంధిత గ్రూప్ ల కోర్సులు పూర్తి చేసి మరియు ప్రస్తుతం చదువుతున్న వారు కూడా అర్హులని ఆయన చెప్పారు. ఇతర వివరాల కొరకు ప్రిన్సిపాల్( ప్లేస్మెంట్ ఆఫీసర్) డాక్టర్ సిహెచ్ సుధీర్ రెడ్డి డాక్టర్ శ్రీనివాసరావు 9849553107, 995143 2997 నంబర్లకు సంప్రదించవచ్చని ఆయన అన్నారు.

# మహా శివ రాత్రి వేడుకల్లో అపశృతి

**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** మహాశివరాత్రి వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది.శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి వెళ్లిన పెనుగంచిప్రోలు మండలంలోని కొల్లికొండ గ్రామానికి చెందిన,పెరుగు గురవయ్య (35), అతని కుమారు డు వాసు(11) కృష్ణా నదిలో స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందారు .మృతి చెందిన ప్రాంతం తెలంగాణలో ఉండటం వల్ల కొన్ని సాంకేతిక సమస్యలు తోడవడంతో మృతుని బంధువులు వెంటనే ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం,రఘురామ్ దగ్గరకు రాగా ఆయన వెంటనే విజయవాడ కమిషనర్ తోను మరియు నందిగామ ఏ సిపి తో మాట్లాడి తెలంగాణ పోలీస్ అధికారులతో కూడా మాట్లాడి సమన్వయం చేసి మృతదేహాలను ఆంధ్రప్రదేశ్ పోలీసులకు అప్పగించటం జరిగింది, కొద్దిసేపటి క్రితమే పోలీస్ వాహనంలో మృతదేహాలు విజయవాడ దాటి కొల్లికోళ్ళ లోని వారి స్వగృహానికి వస్తున్నాయని సమాచారం అందింది.మృతుల కుటుంబాలను రఘురామ్ పరామర్శించి ధైర్యంగా ఉండమని భరోసా ఇవ్వడం జరిగింది.

# బెజవాడ దుర్గమ్మకు మంగళగిరి చేనేత పట్టు వస్త్రాలు

**విజయవాడ,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బెజవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారికి శ్రీ శివభక్త మార్కండేయ వంశీకులు బుధవారం చేనేత పట్టు వస్త్రాలను బహూకరించారు. మంగళగిరిలో భక్త మార్కండేయ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేనేత మగ్గాలపై వారం రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఈ వస్త్రాలను ప్రత్యేకంగా తయారు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగే శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి శివభక్త మార్కండేయ వంశీకులు చేనేత పట్టు వస్త్రాలు సమర్పించటం ఆనవాయితీగా వస్తోంది. ఈ సంవత్సరం ప్రధాన కైంకర్య పరులుగా మార్కండేయ ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు చిల్లపల్లి శ్రీనివాసరావు, గౌరీ దంపతులు, గుత్తికొండ ధనుంజయరావు, విజయ దంపతులు అమ్మవార్లకు అయ్యవార్లకు చేనేత కళ్యాణ వస్త్ర నివేదన చేశారు. మార్కండేయ ట్రస్ట్ చైర్మన్ దామర్ల వెంకట నరసింహం ఆధ్వర్యంలో సభ్యులు పవిత్ర నేత పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ, గాజులు, విభూది, ఫల పుష్పాలు తదితరాలను 11 సాంప్రదాయ వెదురు పల్లెములలో తలపై పెట్టుకుని ఆలయానికి విచ్చేశారు.







ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం గణపవరం గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడు కూలిపోతుందోనని గ్రామస్తులు భయ పడుతున్నారు. ఓవర్ హెడ్ ట్యాంక్ నాలుగు పిల్లర్లలో ఒక పిల్లర్ నుంచి శిథిలాలు బయట పడ్డాయి. శిథిలమైన ఓవర్ హెడ్ ట్యాంక్ పిల్లర్లకు మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

-మైలవరం,ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :

# నెట్టెం రఘురామ్ కి ఎమ్మెల్సీ ఇవ్వాలి



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 26 (వార్తాప్రభ) :** ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కు టీడీపీ పార్టీ ఎదుగుదలకు ఎనలేని కృషి చేస్తూ మాజీ మంత్రి ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం నాయకులకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో ఎనలేని సేవలు అందిస్తూ ఇటీవలి ఎన్నికలలో ప్రతి ఒక్క నియోజకవర్గంలోని ఎమ్మెల్యేల విజయంకు శ్రమించి సేవలు అందించారు. ఎంతోమంది కొత్తవాళ్లకు రాజకీయ గురువుగా అన్నివర్గాల ప్రజలతో మమేకమై ఎనలేని సేవలు అందించిన ప్రజా సేవకుడు రఘురాం. ప్రజలమనిషి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ కి ఎమ్మెల్సీ పదవి అవకాశం కల్పించి, గౌరవించాలని తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,నియోజకవర్గం ప్రజలు టిడిపి అధిష్టానాన్ని కోరుతున్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188